# కర్నూలు | నంద్యాల వార్త

6 ఏప్రిల్, 2025 | ఆదివారం | పేజీలు 4


## పల్లెలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి.. సుడిగాలి పర్యటన

- పల్లెలో ప్రభుత్వ సేవల పై మంత్రి ఆకస్మిక తనిఖీలు
- పౌరసరఫరాల గోడౌన్, బాలికల ప్రభుత్వ వసతి గృహం, ఎస్సార్బీసీ కాలువ లైనింగ్‌ను పరిశీలించిన మంత్రి

**బనగానపల్లె, ఏప్రిల్5, ప్రభాతవార్త:**

రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి శనివారం బనగానపల్లె పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. పట్టణంలో వివిధ ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందిస్తున్న సేవల పై మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు. వివిధ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పనులను పరిశీలించారు. ముందుగా మంత్రి పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత హకు ్కల పరిరక్షకుడు, సమతమూర్తి, గొప్ప పాలనదక్షకుడు, మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్‌రావ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యాగంటిపల్లె రహదారిలోని ఎస్సార్బీసీ కాలువ ప్రాంతానికి వెళ్లి కాలువ పొడవునా పెరిగిన ముళ్ల కంపను గమనించి వాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్సీ బాలికల వసతి గృహానికి వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. హాస్టల్ బాలికలతో మాట్లాడి వారికి భోజన వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకునా ్నరు. అలాగే సమీపంలోని పౌరసరఫరాల గోడౌన్‌కు వెళ్లి అక్కడి అధికారులతో ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించాలని ఆదేశించారు. స్థానిక శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాములవారి కళ్యాణోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. పనులు మరింత వేగవంతంగా చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ తనిఖీల్లో మంత్రి వెంట తహసీల్దార్ నారాయణ రెడ్డి, పంచాయతీరాజ్ డీఈ నాగశ్రీనివాసులు, ఏఈ రమణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మధుసూదన్, ఏఈ సాయికృష్ణ, ఎస్సార్బీసీ ఇంజనీర్లు, గోడౌన్ అధికారి మరియు ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.





## విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలి

**- రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్**

**కర్నూలు విద్య, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**

విద్యార్థులకు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందించాలని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. శ్రీలక్ష్మీవిద్యాసంస్థల గ్రాడ్యుయేషన్ డే మరియు పేరెంట్స్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర ్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు సాంప్రదాయ విలువలను నేర్పిస్తు భావితరాలకు ఉపయోగపడేవిధంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అన్నిరంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని వాటిని అందిపుచ్చుకునేందుకు విద్యార్థులు చిన్నప్పటి నుంచే అన్నిరంగాల పట్ల అసక్తి పెంచుకోవాలన్నారు. విద్యకు కర్నూలు నగరం ఒక ప్రత్యేకత నిలిచిందన్నారు. శ్రీలక్ష్మి విద్యాసంస్థలు ఏర్పాటు అయినప్పటి నుంచి మంచి విద్యను అందిస్తు సమాజాభివృద్ధికి ఎంతగానో కృషిచేస్తుందన్నారు. కొత్తగా వచ్చిన మేనేజ్మెంట్ కూడ అదేవిధంగా పనిచేస్తు విశేష అనుభవంతో ప్రపంచవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న టువంటి మార్పులకు ఎప్పటికప్పుడు గమనిస్తు వాటిని ఇక్కడి విద్యార్థులకు అందజేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడ చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ పిల్లలకు ఆదర్శంగా ఉండాలని టీజీ వెంకటేష్ కోరారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులకు టీజీ వెంకటేష్ క్విజ్ నిర్వహించి పిల్లలకు నగదు బహుమతి అందజేశారు. ఈకార ్యక్రమంలో దీపకాంత్, శేషన్న, మాధవిలత, అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.




# సర్వేలతో..సరి..!

- లక్ష్యాల పేరుతో పనిభారం..
- తీవ్ర ఒత్తిడిలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు

**ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వే కారణంగా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు సతమతమవుతున్నారు. అధికారులు ఇచ్చే టార్గెట్‌ల ఒత్తిడితో ఆందోళన చెందుతున్నారు. అనారోగ్యంగా ఉన్నా సెలవు దొరకని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.**

**వివరాల్లోకి వెళితే...**






**హాలహర్వి, ఏప్రిల్05, ప్రభాతవార్త;**

హాలహర్వి మండలంలో 15 గ్రామ సచివాలయాలకు గానూ 40 మంది మాత్రమే ఉన్నారు. ఒక్కొక్కరికి రెండు, మూడు శాఖలు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఇన్‌చార్జి బాధ్యతతో పని భారం ఎక్కువయ్యిందని సిబ్బంది ఆందోళనకు గురవుతున్నారు. ప్రతి రోజూ సర్వేలకే సమయం సరిపోతుందని పెండింగ్ పనులు చేయలేక పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న పీ4 సర్వే, వర్క్ ఫ్రం హోం సర్వే, ఎంఎస్ ఎంఈట సర్వే, హౌస్‌ఓల్డ్ జియో ట్యాగింగ్ సర్వే, మిస్సింగ్ సిటీజన్ డేటా ఎంట్రీ, పీజీఆర్ఎస్, ఈకేవైసీ, డెత్ వెరిఫికేషన్, ఆధార్ మిస్సింగ్ తదితర సర్వేలను సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు చేస్తున్నారు. దీంతో పాటు ఆయా సర్వేలు ఫలానా సమయంలో పూర్తి చేయాలని ఆదేశాలతో సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. సర్వేలతో పాటు గ్రామసభలు, ఇంటి పన్ను వసూళ్లు, పింఛన్ల పంపిణీ కార్యక్రమాలు కూడా చేయడంతో పనిభారంతో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. ఒకేసారి ఇన్ని సర్వే చేయడంతో అనారోగ్యాలకు గురవుతున్నామని సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు.

**- మహిళా సంరక్షణ కార్యదర్శుల పరిస్థితి దయనీయం...**

సచివాలయంలో పనిచేస్తున్న మహిళా సంరక్షణ కార్యదర్శుల పరిస్థితి దయనీయంగా మారుతోంది. సిబ్బంది కొరత ఉన్న సచివాలయంలో మహిళ సంరక్షణ కార్యదర్శులు రెండు, మూడు శాఖలు ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకుని సర్వేలు చేస్తున్నారు. అయితే కొంతమంది పోలీసులు మహిళా సంరక్షణ కార్యదర్శులను పోలీస్‌స్టేషన్ డ్యూటీలకు, రథోత్సవం బందోబస్తులు, ఎగ్జామ్ డ్యూటీలు వేస్తూ మహిళా సంరక్షణ కార్యదర్శులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సచివాలయంలో ఉండి సర్వేలు చేయాలా లేక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి స్టేషన్ డ్యూటీ చేయాలా అని మహిళా సంరక్షణ కార్యదర్శులు అయోమయానికి గురవుతున్నారు. మండల అధికారులు సర్వేలు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పోలీసులు స్టేషన్ డ్యూటీలకు రావాలని చెబుతున్నారు. ఎవరి మాట వినాలో సచివాలయంలో ఉద్యోగం చేయాలో, పోలీస్‌స్టేషన్‌లో డ్యూటీ చేయాలో అర్థం కావడంలేదని మహిళా సంరక్షణ కార్యదర్శులు వాపోతున్నారు. డీజీపీ మహిళా సంరక్షణ కార్యదర్శులను పోలీస్ స్టేషనన్‌డ్యూటీలకు పిలవకూడదని పోలీసులకు ఆదేశాలు జారీ చేశరు. ఎహకోర్టు కూడా సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు పోలీస్‌స్టేషన్‌కు సంబంధంలేదని కోర్టు తీర్పు చెప్పింది. అయితే కొంతమంది ఎస్ఐలు హైకోర్టు ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నారు. సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులను తరుచూ పోలీస్‌స్టేషన్ డ్యూటీలకు పిలుస్తూ, రథోత్సవం బందోబస్తులు, ఎగ్జామ్ బందోబస్తుకు పంపిస్తున్నారని మహిళా సంరక్షణ కార్యదర్శులు వాపోతున్నారు. ప్రభుత్వం నిర్వహించే సర్వేలు నిర్వహించాలా, పోలీసు బందోబస్తులు నిర్వహించాలా అని మహిళా సంరక్షణ కార్యదర్శులు అయోమయానికి గురవుతున్నారు.

### సర్వేలు సకాలంలో పూర్తి చేయాలి :

**- వరలక్ష్మి, ఎంపీడీఓ, హాలహర్వి**



పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పని చేయాలి. గ్రామాల్లో సర్వేలు సకాలంలో పూర్తి చేయాలి. మండలంలో సచివాలయ సిబ్బంది కొరత ఉన్నా సర్వే నిర్వహణలో హాలహర్వి మండలం మొదటి స్థానంలో ఉంది. మహిళా సంరక్షణ కార్యదర్శులు తమ అనుమతి లేకుండా పోలీస్‌స్టేషన్ డ్యూటీలకు వెళితే చర్యలు తీసుకుంటాం. హైకోర్టు కూడా సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు పోలీస్‌స్టేషన్‌కు సంబంధం లేదని చెప్పింది. తమ అనుమతి లేకుండా పోలీస్‌స్టేషన్ డ్యూటీలకు గానీ బందోబస్తులకు గానీ వెళితే మెమోలు జారీ చేసి జీతాలు నిలిపివేస్తాం.

### పనిభారం తగ్గించాలని వినతిపత్రం అందించాం

**- రామాంజనేయులు, గూళ్యం గ్రామ పంచాయతీ కార్యదర్శి**



ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వేలతో పనిభారం ఎక్కువగా ఉంది. రాత్రి 8 గంటల వరకు సర్వే చేస్తున్నాం. పని ఒత్తిడి వల్ల అనారోగ్యానికి గురవుతున్నాం. ఒక్కరోజు సెలవు దొరకని పరిస్థితి ఏర్పడింది. పనిభారం తగ్గించాలని రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోలకు వినతి పత్రాలను కూడా అందజేశాం. మా సమస్య ఎప్పుడు పరిష్కారమవుతుందో వేచి చూడాలి.



## నవమి వేళ..
## జగదాభిరాముని.. కళ్యాణ హేళ..!

- కళ్యాణ వైభోగమే.. శ్రీ సీతారాముల కళ్యాణం
- శ్రీ సీతారాముల కళ్యాణం చూతం రారండి..
- నేడు శ్రీరామ నవమి...

**"శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే.. సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే""**

**"చైత్ర శుద్ధ నవమి శ్రీరాముడు జన్మించిన రోజు..సకల గుణాభిరాముని భక్తితో కొలుస్తూ శ్రీరామ నవమిని ప్రజలు వేడుకగా జరుపుకుంటారు. ఈ పర్వదినం సందర్భంగా పలు చోట్ల శ్రీరామ దేవాలయాలన్ని ముస్తాబు అయ్యాయి.. రాముడు పుట్టడం మానవుడుగానే పుట్టాడు. కానీ, పెరగడం దైవిక లక్షణాలతో పెరిగాడు. ఆయన అనుసరించిన ఆదర్శలన్నీ మానవ సాధ్యమైనవి కావు. మహిమలు చూపకపోతేనేం, మనిషిగా మన్ననలు అందుకున్నాడు. శత్రువుల నోట కూడా ధర్మస్వరూపుడన్న ప్రశంసలు పొందినవాడు. ఆయన అనుసరించింది ధర్మం కాదు..ధర్మమే ఆయనను అనుసరించింది అన్నట్లుగా ప్రవర్తించాడు. తన నడవడికతో పరాక్రమంతో, ధర్మానుసరణతో, సుపరిపాలనతో దేవుడిగా శ్రీరాముడు జనం గుండెల్లో గూడు కట్టుకున్నాడు"..**

కోసిగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

త్రేతా యుగంలో దశరథ మహారాజు నిర్వహించిన పుత్రా కామేష్టి యాగం ఫలితంగా సాక్షాత్తు ఆ శ్రీమహావిష్ణువే శ్రీరాముడిగా కౌసల్యాదేవికి చైత్రశుద్ధ నవమినాడు జన్మించినందున ఆ రోజును శ్రీరామ నవమిగా జరుపుకుంటారు. ఇక శ్రీమహావిష్ణువు శ్రీరాముడిగా లోక కళ్యాణం కోసం జన్మించి రావణ సంహారం చేసాడనేదానికి ప్రతీకగా ఆయన జన్మించిన శ్రీరామ నవమి రోజునే అభిజిత్ లగ్నంలో కళ్యాణోత్సవాన్ని జరుపుకోవటం అనాదిగా వస్తున్న ఆచారం.. అంతేకాకుండ ఈ శ్రీరామనవమి వసంత రుతువులో వస్తుంది. దీంతో ఉగాది మొదలుకుని శ్రీరామనవమి వరకు తొమ్మిది రోజులపాటు 'వసంత నవరాత్రులు' జరుపుకోవటం, ఈ తొమ్మిది రోజులు ప్రత్యేక పుజాధికాలు నిర్వహించటం పరిపాటి..

శ్రీరామ నవమి తిథి:-

శ్రీరామ నవమి దేశ వ్యాప్తంగా ఆదివారం జరపుకోనున్నారు..నవమి తిథి శనివారం అర్థరాత్రి దాటిన తరువాత 12:23 గంటలకు ప్రారంభమైఆదివారం రాత్రి 11:30 గంటలకు ముగిస్తుంది..


• వివరాలు 2లో


## 43సంవత్సరాలుగా పార్టీకి సేవలందిస్తున్న వారికి పాదాభివందనం

**- 63,250 మంది క్రియాశీలక సభ్యులతో నంద్యాల టిడిపి కుటుంబం : రాష్ట్ర మంత్రి ఎన్ఎండి.ఫరూక్**

**నంద్యాల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త ప్రతినిధి**

43 సంవత్సరాలుగా తన వెంటే వెంటూ తెలుగు దేశం పార్టీకి సేవలందిస్తున్న నిస్వార్థపరులైన కార్యకర్తలకు రాష్ట్రమంత్రి ఎన్ఎండి. ఫరూక్ పాదాభివందనం తెలిపారు. నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీనాయకులు, కార్యకర్తల ఆత్మీయసమావేశంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన పార్టీ సభ్యత్వనమోదులో నంద్యాల నియోజకవర్గంలో 63,250 మంది సభ్యత్వాన్ని నమోదుచేసుకోవడంతో పాటు జిల్లాలో అత్యధికంగా లక్ష రూపాయలు చెల్లించి శాశ్వతసభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి. ఫరూక్ మాటా ్లడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తన వెంట ఉంటూ పార్టీకి సేవలందిస్తున్న వారి రుణం ఈ జన్మలో తీర్చుకోలేనిదన్నారు.నంద్యాలలో తెలుగు దేశంపార్టీ కార్యకర్తలకు ఎన్నోసార్లు కష్టనష్టాలు ఎదురైనా, వలస నాయకులతో ఇబ్బందులకు గురైనా పార్టీని వీడకుండ నిస్వార్థంగా పార్టీకి అంకితమై సేవలందించారని కొనియాడారు. రాష్ట్రంలో సభ్యత్వం పొందిన టిడిపి కార్యకర్తలకు రూ. 5లక్షల ప్రమాదబీమా వర్తిస్తుందన్నారు. కార్యకర్త కుటుంబానికి అన్ని విధాలుగా అండగా తోడుగా ఉంటామని తెలియజేశారు. ఈ ఘనత సాధించడంలో కీలకపాత్ర పోషించిన ప్రతి టిడిపి నాయకుడు, కార్యకర్తలకు పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు ఎన్ఎండి. ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో 63వేల మంది స్వచ్ఛందంగా పార్టీలో చేరడం హర్షణీయమన్నారు. పార్టీకి సేవలందించిన వారందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సభ్యత్వనమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదరి ్శ రామచంద్రారావు, జిల్లెల్ల శ్రీరాములు, ఎపి మార్క్‌ఫెడ్ కారొ ్పరేషన్ డైరెక్టర్ తాతిరెడ్డితులసిరెడ్డి, కౌన్సిలర్లు కండేశ్యామ్ సుందర్‌లాల్, జైనాబి, నాగార్జున, శ్రీదేవి, పట్టణ అధ్యక్షులు మనియార్‌ఖలీల్, నంద్యాల అసెంబ్లీ తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## వైసీపీ శ్రేణుల పై కక్షసాధింపు చర్యలు

**బనగానపల్లె, ఏప్రిల్5, ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ శ్రేణుల పై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ దాడులు చేస్తున్నారని అధికారులు కూడా వారికి సహకరిస్తున్నారని అయితే తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శనివారం అవుకు పట్టణంలో వైసీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని నిర ్వహించారు. ఈ సమావేశానికి అవుకు మండల పరిషత్ అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌రెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అలాగే మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అవుకు మండల నూతన వైఎస్సార్‌సీపీ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని నియోజకవర్గంలో వైసీపీ శ్రేణుల పై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న కూటమి నాయకులను ఏ ఒక్కరిని విడిచిపెట్టే ప్రసక్తే ఉండదని తెలిపారు. కార్యకర్తలు, శ్రేణులందరూ ధైర్యంగా ఉండాలన్నారు. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్న అధికారులు భారీ మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2.0చూపిస్తానన్న వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూడా వైసీపీ శ్రేణులు సిద్దంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.












# గోవిందపల్లెలో.. భగ్గుమన్న పాతకక్షలు..!

- వైకాపా నేతపై గొడ్డళ్లతో.. దాడి
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇందూరిప్రతాపరెడ్డి
- ఘటనాస్థలాన్ని సందర్శించిన నంద్యాల జిల్లా ఎస్‌పి







**నంద్యాల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లా శిరువెళ్ల మండలం గోవిందపల్లె గ్రామంలో శనివారం పాతకక్షలు భగ్గుమన్నాయి. గ్రామంలోని శివాలయంలో శిరువెళ్ల మండల వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కన్వీనర్ ఇందూరి ప్రతాపరెడ్డి పూజలు నిర్వహిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో దాడి చేశారు. ప్రతిశనివారం ఆనవాయితీగా ఆలయంలో పూజలు నిర్వహించేందుకు గ్రామంలోని ఆలయంలోనికి వస్తారని ఒక పథకం ప్రకారం ముట్టుబెట్టేందుకు గొడ్డళ్లతో దాడిచేసినట్లు తెలుస్తుంది. గ్రామ ఫ్యాక్షన్ నేపథ్యాన్ని పరిశీలిస్తే ప్రస ్తుతం దాడిలో గాయపడిన ఇందూరి ప్రతాపరెడ్డి సోదరుడు ఇందూరిప్రభాకరరెడ్డి శిరువెళ్ల ఎంపిపిగా పనిచేశారు. ఇందూరు ప్రభాకరరెడ్డి, ఆయన వెంట ఉన్న శ్రీనివాసరెడ్డి 2017లో హత్యకు గురయ్యారు. ఇందూరు ప్రభాకరరెడ్డి తండ్రి నారాయణరెడ్డి 1987లో హత్యకు గురయ్యారు. అయితే దాడికి గురైన ప్రతాపరెడ్డి సోదరుడు ఇందూరి ప్రభాకరరెడ్డి 2017హత్యకు గురైన కేసు విచారణకు రావడంతో ఈ దాడిజరిగినట్లుగా భావిస్తున్నారు. నంద్యాల పట ్టణంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రతాపరెడ్డిని ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి పరామర్శించి ఘటన వివరాలు తెలుసుకు న్నారు. ఊహించని రీతిలో గోవిందపల్లెలో ఘటన చేసుకోవడంతో పోలీసులు అప్రమత్త మయ్యారు. ముందు జాగ్రత్తగా గ్రామంలో పోలీసులను మొహరింప జేశారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో దాడికలకలంతో గ్రామస్తులు ఏమి జరుగుతుందోనని ఆందోళన చెందారు. అయితే పోలీసులు ముందుజాగ్రత్త చర్యలు తీసుకుని బందోబస్తు ఏర్పాటుచేసి శాంతి భద్రతలపై ప్రజలకు భరోసా కల్పించారు. ఆళ్లగడ్డ డిఎస్‌పి ప్రమోద్ ఆధ్వర్యంలో భారీగా గ్రామంలో బందోబస్తు ఏర్పాటుచేశారు. సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణా గోవిందపల్లె గ్రామానికి చేరుకుని సంఘ టనాస్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో దాడి ఘటన చోటుచేసుకోవడంతో గ్రామంపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. సిసికెమెరాల ద్వారా పోలీసులు దాడికి సంబంధించిన వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి డాగ్ స్క్వాడ్‌ను రప్పించి ఆధారాల కోసం గాలించారు. ఇదిలా ఉండగా దాడి ఎవరుచేశారు, కారణాలు ఏమిటి, పాతకక్షలే కారణమా, మరే ఇతర కారణాలు ఉన్నాయా అన్నది అన్ని కోణాల్లో పోలీసులు పరిశీలిస్తున్నారు.

### రైలు ఢీకొని.. వ్యక్తి మృతి..!

**ఆదోనిలీగల్, ఏప్రిల్05, ప్రభాతవార్త;**



ఆదోని యార్డు కి.మీ. నం.494/ 37-38 వద్ద పట్టణంలోని అమరావతినగర్‌కు చెందిన ముల్లనూరు మొహమ్మద్(32) శనివారం రైలే ్వ ట్రాక్ దాటుతుండగా గూడ్స్ రైలు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. ఇషయం తెలుసుకున్న రైలే ్వ ఎస్ఐ గోపాల్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# విద్యార్థులకు విద్యతోపాటు సంస్కారం నేర్పాలి - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

- తల్లిదండ్రుల ప్రవర్తన పిల్లల పై ఉంటుంది
- వీలైనంత వరకు చరవాణికి దూరంగా ఉండాలి
- బీసీ రాజారెడ్డికి ఘనస్వాగతం పలికిన నెహ్రూ విద్యా సంస్థల అధినేత హరినాథరెడ్డి

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్5, ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యతోపాటు సంస్కారం నేర్పించాలని సంస్కారంలేకపోతే భావితరాలు ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుందని అరుణ భారతి సాహితి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. శనివారం బనగానపల్లె పట్టణంలోని నెహ్రూ హైస్కూల్ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు కోడూరు హరినాథరెడ్డి ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి యూపీ స్కూల్ విద్యార్థులచేత కమ్యూనికేషన్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి హాజరయ్యారు. ముందుగా బీసీ రాజారెడ్డి అక్కడికి చేరుకోగానే కోడూరు కమల్‌తేజారెడ్డి, కోడూరు రవితేజారెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి బీసీ రాజారెడ్డి మాట్లాడారు. అనంతరం బీసీ రాజారెడ్డిని దుశ్శాలువలతో నెహ్రూ విద్యాసంస్థల



అధినేతలు సత్కరించారు. తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను బీసీ రాజారెడ్డి తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. నెహ్రూ హైస్కూల్‌తో తనకు గత 45సంవత్సరాల నుండి అనుబంధం ఉందని తాను బనగానపల్లె పట్టణానికి సర్పంచ్‌గా పనిచేసిన కాలంలో ఖాజీవాడ, గోపాల్‌నగర్ వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. మొదట ఖాజీవాడ కాలనీలో నెహ్రూ స్కూల్ స్థాపించడం జరిగిందని బీసీ రాజారెడ్డి గతాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ స్థాయికి నెహ్రూ విద్యాసంస్థ ఎదగడానికి హరినాథరెడ్డి కృషి, పట్టుదల, ధృఢసంకల్పం, క్రమశిక్షణ చాలా గొప్పదని కోడూరు హరినాథరెడ్డి సేవలను బీసీ రాజారెడ్డి గుర్తు చేశారు. రాత్రి వేళల్లో పిల్లల ఎదురుగా తల్లిదండ్రులు చరవాణితో గడిపితే పిల్లలు కూడా అదే నేర్చుకుంటారని తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రేమ కలిగి ఉండాలని, పిల్లల పెంపకం, ధృఢత్వం, బలవంతులుగా పిల్లలను తీర్చిదిద్దాలన్నారు.

**పిల్లలను ఆరోగ్యవంతులుగా పెంచాలి :** తల్లిదండ్రులు తమ పిల్లలను ఆరోగ్యవంతులుగా పెంచాలని బయట దొరికే ప్రతి ఆహారాన్ని పిల్లలకు ఇవ్వకూడదన్నారు. మానసికంగా పిల్లలు తల్లిదండ్రులు ధృఢంగా ఉండాలన్నారు. మనోధైర్యం కోల్పోకుండా నిరంతరం కోడూరు హరినాథరెడ్డి శ్రమించడంతోనే నేడు 300 నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి నెహ్రూ స్కూల్ ఒక వేదికగా మారిందన్నారు. విద్యాదానం మహాదానమని, విలువలు, సంస్కారం కలిగిన విద్యతో సమాజంలో మార్పు వస్తుందన్నారు. లోకజ్ఞానం కూడా పిల్లలకు తెలిసి ఉండాలని బీసీ రాజారెడ్డి చెప్పుకొచ్చారు. అనంతరం కోడూరు కమల్‌తేజారెడ్డి, కోడూరు రవితేజారెడ్డి, కోడూరు కవితారెడ్డి, ఏవో లక్ష్మి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ కార్డులను పంపిణి చేసిన నాయకులు



**తుగ్గలి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ యండ చౌడప్ప ఆధ్వర్యంలో సలహాదారుడు ఎస్.ప్రతాప్‌యాదవ్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను పంపిణి చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు టిడిపిని నమ్మిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు యువతి, యువకులు ఎవ్వరు నష్ట పోకూడదని పార్టీ కోసం పని చేసిన టిడిపి కుటుంబసభ్యుల కోసం పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు ప్రమాదాలు సంభవించిన, మరణించిన కుటుంబాలు చిన్నాభిన్నం కాకుండా కాపాడేందుకు ఇన్సూరెన్స్ ఏర్పాటు చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాశీం, వార్డు మెంబర్ వీరేంద్ర, లక్ష్మినారాయణ, రాముడు, ఈరన్న, రాజు, మనోహార్ తదితరులు పాల్గొన్నారు.

## కెబివిపిల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**చాగలమర్రి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



2025-2026 విద్యాసంవత్సరానికి గాను కెబివిపిల్లో 6, 11తరగతుల్లో ప్రవేశాలకోసం, 7. 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని చాగలమర్రి కెబివిపి ఎస్ఓ సునీత తెలిపారు. ఆమె శనివారం మాట్లాడుతూ మార్చి 22 నుంచి ఏప్రిల్ 11వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయన్నారు. అనాథలు, బడిబయట పిల్లలు, డ్రాపౌట్స్(బడిమానేసిన వారు) పేద, ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ, బిపిఎల్ బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. గుగూల్ ఓపెన్ చేసి ఎపికెజిబివి.ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ అని టైపు చేసి చేరబోయే తరగతి వారీగా (6వతరగతి, 7, 8, 9, 10 విడిగా, 11విడిగా, 12విడిగా) అప్లికేషన్ ఫారం లాగిన్ అవ్వాలన్నారు. లాగిన్‌పై విద్యార్థిని ఆధార్‌నెంబరు, పుట్టినతేదీ ఎంటర్ చేసి క్యాప్చా టైప్‌చేస్తే అప్లికేషన్ ఓపెన్ అవుతుందన్నారు. ఒక్కసారి ఆధార్ నమోదు చేసిన తర్వాత కొత్త అప్లికేషన్ పెట్టుకోవడానికి వీలుకాదన్నారు. విద్యార్థికి కావలసిన తరగతిని ఎంపిక చేసుకోవాలన్నారు. విద్యార్థి ఆధార్‌నెంబరు, తల్లి, తండ్రి, సంరక్షకుల ఆధార్‌నెంబరు, ఫోన్‌నెంబరు, కులం, ఆదాయం ధృవీకరణపత్రాలు, రేషన్‌కార్డు, చైల్డ్‌ఇన్ఫోనెంబరు(ప్రస్తుతం చదువుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుల వద్ద తీసుకోవాలి) అవసరమన్నారు. లాగిన్ ఓపెన్ అయిన తర్వాత చేరాల్సిన తరగతి జాగ్రత్తగా సరిచూసుకుని ఆధార్‌నెంబరు టైప్ చేసి విద్యార్థిని ఇంటిపేరు, తల్లి, తండ్రి, ఫోన్‌నెంబరు, చైల్డ్ ఇన్ఫోనెంబరు, పిన్‌కోడ్, తండ్రిపేరు, ఆధార్‌నెంబరు, తల్లిపేరు, ఆధార్‌నెంబరు తల్లిలేదా తండ్రి లేదా సంరక్షకుల వృత్తి, వార్షికఆదాయం, కులం, ఉపకులం మతం, పూర్తిచిరునామా, విద్యార్థిని గత రెండేళ్ల చదువు వివరాలు చేరాలనుకుంటున్న కెజిబివి వివరాలు ఎంపిక చేసుకోవాలన్నారు. 3.5సెంమీ(వెడల్పు) 4.5సెంమీ(పొడవు)తో విద్యార్థిని పాస్‌సైజు ఫోటో అప్‌లోడ్ చేసి డిక్లరేషన్ టిక్ పెట్టి ఒకసారి ప్రివ్యూ ఫారం క్షుణ్ణంగా చూసుకుని సబ్మిట్ చేయాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత ఏవైనా సందేహాలు వస్తే కెజిబివి.ఎస్ఎంఎజిఆర్ఎ.అట్‌దిరేట్ ఆఫ్ జిమెయిల్.కామ్‌కు మెయిల్ చేస్తే రెండురోజులలోపల అదే మెయిల్‌కు రిప్లయి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏవైనా సమస్యలు, సందేహాలకు స్థానిక కెజిబిలో సంప్రదించాలని ఆమె కోరారు.

## వక్ఫ్ బోర్డ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

-జిల్లా పరిషత్ కో అప్షన్ మెంబర్ ఇలియాస్ ఖాన్

**వెలుగోడు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** దేశంలోని ముస్లీం మైనార్టీల మనోభావాలను దెబ్బతీసే వక్ఫ్‌బోర్డు చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ కో అప్షన్ మెంబర్ ఇలియాస్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశంలోని 25 కోట్ల ముస్లీంలతో పాటు లౌకికవాదులు, ప్రజాస్వామ్యవాదులు వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నప్పటికి ఎన్డియే దాని మిత్రపక్షాలు బిల్లుకు మద్దతు ఇచ్చి ముస్లీం ప్రజలను మోసగించాయన్నారు. ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లీం ప్రజల పక్షపాతి అని చెప్పుకుంటూనే ముస్లీం వర్గాలు వ్యతిరేకిస్తున్న బిల్లుకు మద్దతు పలికి రాష్ట్ర ముస్లీం మైనార్టీలను మోసగించారన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తు దేశంలోని ఎన్డీయే వ్యతిరేక రాజకీయ పార్టీలతో కలిసి పోరాటం చేస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశంలో పార్టీలో ఉన్న ముస్లీం మైనార్టీలు, ముస్లీం మైనార్టీల రాజ్యాంగ హక్కులను కాపాడేవారైతే తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఓవిధంగా, ఢిల్లీలో ఇంకోవిధంగా మాట్లాడే చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలు నమ్మారాదన్నారు. అమలుకు చేతకాని పథకాలను రాష్ట్ర ప్రజలకు ఎరగా చూపి అధికారాన్ని దక్కించుకొని వాటిని అమలు చేయక రాష్ట్ర ప్రజలను మోసగించారన్నారు. ఈకారక్రమంలో వైసీపీ నాయకులు షంషీర్ అలి, ముర్తుజా వలి, మొహమ్మద్ ఖాన్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఉమామహేశ్వరాలయంలో ముగిసిన రామాయణ ప్రవచనం



**పగిడ్యాల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాలలో వెలసిన శ్రీఉమామహేశ్వరస్వామి ఆలయంలో ప్రముఖ శ్రీఉమామహేశ్వర పీఠం అధ్యాత్మిక వేత్త బొగ్గుల శివారెడ్డి 40రోజులు ఉపవాసం అనంతరం శ్రీవాల్మీకి రామాణం పూర్తి ప్రవచనం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా శ్రీఆంజనేయస్వామికి ఆకుపూజ, పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. ప్రత్యేకపూజా కార్యక్రమం అనంతరం ప్రాసవితరణ, పానకం పందేరం చేశారు. ఈ కార్యక్రమంలో రమణయ్యశెట్టి, రాయపు గోవిందరెడ్డి, మంజులాదేవి, ప్రభావతమ్మ, వరలక్ష్మి, లలితమ్మ, జగదీశ్వరరెడ్డి, బొగ్గుల శారదమ్మ, భాగ్యలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుడికి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జనసేన ఇన్‌చార్జి



**దేవనకొండ, ఏప్రిల్05, ప్రభాతవార్త;** మండలంలోని తెర్నెకల్ గ్రామంలో మార్చి నెల 28వ తేదీన గిరిపోగు ప్రతాప్ అనే యువకుడు గ్రామసభకు వేసిన టెంటును తొలగిస్తుండగా విద్యుత్ ప్రమాదానికి గురై మృతిచెందాడు. ఈ మేరకు బాధితా కుటుంబానికి శనివారం ఆలూరు జనసేన పార్టీ ఇన్‌చార్జి వెంకప్ప రూ.1.50 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇన్‌చార్జి మాట్లాడుతూ గిరిపోగు ప్రతాప్ మృతి బాధాకరమన్నారు. బాధితా కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, తెర్నెకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్, జనసేన, టీడీపీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 12న బంటుపల్లిలో కబడ్డీ పోటీలు

**దేవనకొండ, ఏప్రిల్05, ప్రభాతవార్త;**

మండలంలోని బంటుపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి తిరునాల సందర్భంగా ఈనెల 12వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు, ఆర్గనైజర్లు శనివారం తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.30 వేలు, రెండో బహుమతి రూ.20 వేలు, మూడో బహుమతి రూ.15 వేలు, నాలుగో బహుమతి రూ.10 వేలు, ఐదో బహుమతి రూ.5 వేలు చొప్పున అందజేస్తారన్నారు. ఈనెల 11వ తేదీలోపు ఆసక్తి గల జట్లు తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 7893753310, 9618736818, 7386832571 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

## దేశంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక పాలన పై పోరాటాలకు సన్నద్ధం కావాలి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు

**బేతంచెర్ల, ఏప్రిల్5, ప్రభాతవార్త:** దేశంలో మూడవసారి నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తరువాత మత విద్వేషాలను రెచ్చగొడుతూ సమాజ విభజనకు ఆజ్యం పోస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వం పై పోరాడేందుకు సన్నద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షతన మండల, పట్టణ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్‌తో కలిసి రామాంజనేయులు ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో దాదాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను మందలించడంకాని, పక్కనపెట్టే ప్రయత్నంకాని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నోరు విప్పకపోవడం దేశంలో కొనసాగుతున్న రాజ్యాంగేతర పాలనకు నిదర్శనమన్నారు. దేశంలో అట్టడుగు వర్గాల ఆకలి కేకలు వినకుండా మోడీ ప్రభుత్వం పై పై అంశాలను చూపుతూ పోతుందన్నారు. వక్ఫ్‌బోర్డు విషయంలో ఎప్పుడులేని విధంగా ఏడుగురు ముస్లిం మైనార్టేతర వ్యక్తులు ఉండేలా చట్టాన్ని తీసుకురావడం ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ, ఇతర మైనార్టీలను అణిచివేసే కుట్ర జరుగుతుందన్నారు. అలాగే హిందు, ముస్లిం, ఇతర మైనార్టీల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వక్ఫ్‌బోర్డు బిల్లు తీసుకురావడం జరిగిందన్నారు. వీటన్నింటిని ఎదుర్కొనేందుకు దేశ వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి పోరాటాలకు సిద్ధం చేయడంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ సన్నాద్ధమవుతుందని దీనికి ప్రజలు సహకరించాలన్నారు. ఇక రాష్ట్రంలో ఎన్నికలప్పుడు తాము పేదల పార్టీ అంటూ ఎన్నో హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ప్రస్తుతం పింఛన్ల పెంపు తప్ప మరి ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదన్నారు. వక్ఫ్‌బోర్డు బిల్లు విషయంలో లోక్‌సభలో చంద్రబాబు మద్దతు పలికితే రాజ్యసభలో వైసీపీ జగన్‌మోహన్‌రెడ్డి మద్దతు పలకడం జరిగిందని ఇలా రెండు పార్టీలు దొందు దొందేనన్న రీతిలో వ్యవహరిస్తున్నయన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ప్రభుత్వం కేవలం రూ.80వేల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు చేపడతామని చెప్పడం తప్ప మరీ ఏ ఇతర ప్రాజెక్టుల పై దృష్టి పెట్టడంలేదన్నారు. ఉత్తరాంధ్రతోపాటు వెనుకబడిన రాయలసీమ జిల్లాలలను సస్యశ్యామలం చేసేందుకు గుండ్రేవుల, వేదావతి, ఆలగనూరు ప్రాజెక్టుల లాంటివి పూర్తిచేస్తే లక్షల ఎకరాలకు నీళ్లు అందించి సస్యశ్యామలం చేయవచ్చునన్న విషయం ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఇలా ప్రజా సమస్యలన్నింటిని గాలికి వదిలేస్తున్న ప్రభుత్వాల పై ఉద్యమించడానికి అందరు సన్నద్ధం కావాలని దీనికి ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఇళ్ల పట్టాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం చొరవ చూపడంలేదని దీని కోసం ఇప్పటికే రకరకాలుగా నిరసనలు తెలపడం జరిగిందని ఈనెల 14వ తేదిన మరోమారు జిల్లా కేంద్రాల్లో అర్జీలు ఇచ్చేందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సుంకయ్య, రాధాకృష్ణ, శివ, రాంమోహన్, ఉదయ్, తిరుమలేష్, దస్తగిరి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇస్కాల గ్రామంలో అస్వస్థతకు గురైన ఒక కుటుంబం

- కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**




పాములపాడు మండలం ఇస్కాల గ్రామంలో సోమేశ్వరుడు కుటుంబం అస్వస్థతకు గురైంది. సోమేశ్వర కుటుంబంలో ఐదు మంది అస్వస్థతకు గురయ్యారు. సోమేశ్వరుడు, తల్లి శివమ్మ, భార్య లావణ్య, కూతురు నిఖీత, కుమారడు భరత్‌లు అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వీరు కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. వీరి అస్వస్థతకు గల కారణాలు తెలియాల్సి ఉంది. వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వీరిలో శివమ్మ ఆరోగ్యపరిస్థితి ఇంకా కోలుకోవాల్సి ఉందని ఎంఎల్‌హెచ్‌పి సింధూర తెలిపారు. వీరి అస్వస్థతకు ఫుడ్‌ఫాయిజనా లేక ఇతర కారణాలా తెలియాల్సి ఉంది.

## గొప్ప సంఘసంస్కర్త బాబుజగజ్జీవన్‌రామ్

- ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు

**రుద్రవరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** రుద్రవరం ఆదర్శపాఠశాల నందు శనివారం ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరావు అధ్యక్షతన దేశ మాజీ ఉపప్రధాని బాబుజగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యసమరయోధుడు, సంఘసంస్కర్త బాబు జగజ్జీవన్‌రామ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం జీవితకాలం పోరాడారని కొనియాడారు. అనేక అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని ప్రశంసించారు. జీవితమంతా బడుగువర్గాల అభ్యున్నతికై కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్‌జిఎం ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి అద్భుత ప్రదర్శన

-చిన్నారికి ఘన సన్మానం



**నంద్యాల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** రాజమండ్రిలో జరిగిన అమరావతి చిత్రకళ వీధిఇలో నంద్యాల ఆర్‌జిఎం ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి జానకి నిధుస్ అద్భుత ప్రదర్శన చూపారు. విద్యార్థి నిధుస్ శాంతిరాం విద్యాసంస్థల డైరెక్టర్ రఘురాం మిత్రుడి కుమారుడు కావడంతో విశేషం. యాజమన్యాం విద్యార్థిని శనివారం అభినందించారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న అతిపిన్న వయస్సుడైన జానకి నిధిస్‌ను రాష్ట్ర పర్యాటక సాంస్కృతికశాఖ మంత్రి కందులదుర్గేష్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, రాజమహేంద్రవరం శాసనసభ్యులు ఆదిరెడ్డిశ్రీనివాస్, సృజనాత్మకత, సంస్కృతి చైర్‌పర్సన్ తేజస్వి, చిన్నారి జానకివిధిస్‌ను ఘనంగా సన్మానించారు. చిన్నవయసులోనే అద్భుత ప్రదర్శన కనబరిచిన కుమారుడిని తల్లిదండ్రులు అభినందిచారు.

## ఘనంగా బాబుజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**పత్తికొండ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పి.పి. నారాయణదాసు ఆధ్వర్యంలో భారతదేశ తొలి దళిత ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతు ఉప ప్రధానిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఇన్‌చార్జి ఎం.పి.డి.ఓ.స్వర్ణలత, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా పోటీలలో గెలుపు ఓటమిలు సహాజం



**తుగ్గలి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** క్రీడా పోటీలలో గెలుపు ఓటమిలు సహాజమని గెలిచిపుడు పొంగిపోకుండా ఓడినప్పుడు భాధపడకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని టిడిపి కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి మరియు శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శ్రీరామనవమి సంధర్భంగా ఆర్మీ జవాన్లు, గ్రామ పెద్దల సహాకారంతో ఖో-ఖో టోర్నమెంట్ నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఆటల వలన శారీరక దృఢత్వం మెరుగు పడడంమే కాకుండా మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. అందరు స్నేహాపూర్వకంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురావు, పిజికల్ డైరెక్టర్లు సంధ్యానాయక్, హానుమన్న, బహుమతి దాతలు ఆర్మీజవాన్లు, క్రీడాకారులకు ఫిజికల్ డైరెక్టర్ చందునాయక్ టీషర్టులను అందజేశారు. ఆర్గనైజర్లు చంద్రమోటు, యుగేంద్రసాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా భోగేశ్వరుడికి రుద్రాభిషేకం

- ఆరుద్ర నక్షత్రం సందర్భంగా దుర్గా భోగేశ్వరుడికి ప్రత్యేక పూజలు



**గడివేముల, ఏప్రిల్05, ప్రభాతవార్త;** మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలోని ఎర్రమల కొండల్లో వెలిసిన శ్రీ దుర్గా బభగేశ్వర ఆలయంలో దుర్గా సమేత భోగేశ్వరుడికి శనివారంనాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా దుర్గా సమేత భోగేశ్వరస్వామివారికి రుద్ర హోమాలు, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా విచ్చేసిన భక్తులచే స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, గిరిధర్‌శర్మ, పూజారి వంశీకృష్ణ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు జర జాగ్రత్తా..

- డ్రైవింగ్ పట్ల ఆటో డ్రైవర్‌లకు ఎస్ఐ కౌన్సిలింగ్..



**కోసిగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ఆటోలు నడిపై డ్రైవర్లు ప్రయాణంలో మెలుకువలు పాటించి డ్రైవింగ్ చేయాలని ఎస్ఐ హనుమంతరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆటో డ్రైవర్లకు ఎస్ఐ హనుమంతరెడ్డి శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయం మైదానంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఎక్కువ మంది ప్రయాణికులను ఆటోలలో ఎక్కించుకుని ప్రమాదాలకు గురి చేయరాదన్నారు. ముఖ్యంగా అతి వేగం తగ్గించుకోవాలని, అలాగే ఇష్టారాజ్యంగా ఆటోలను నడిపి ఓవర్ టేకింగ్ చేస్తూ ప్రమాదాలకు గురి కాకూడదన్నారు. అంతేకాక ఆటోలలో టేప్ రికార్డులను పెట్టడం వల్ల వెనుక వచ్చే వాహనాల శబ్దం వినిపించక పోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటాయన్నారు.. అందుకే ప్రతి ఆటో డ్రైవర్ అప్రమత్తంతో ఉంటూ ప్రయాణికులను గమ్య స్థానం చేర్చాలన్నారు. ముఖ్యంగా వాహనదారులు ప్రభుత్వ నిబంధనాలు పాటించి లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. అంతేకాక మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని, సెల్‌ఫోన్‌మాట్లాడుకుంటూ వాహనం నడపరాదన్నారు.. వీటికి విరుద్ధంగా ప్రవర్తిస్తే శాఖ పరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు బిఎస్‌ఎన్‌ఎల్ 4జి నెట్ వర్క్‌సేవలు

**నందికొట్కూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**

త్వరలోనే నందికొట్కూరు నియోజకవర్గంలో సెల్ టవర్ సిగ్నల్ వ్యవస్థను మెరుగు పరిచేందుకు ఆరు బిఎస్‌ఎన్‌ఎల్ టవర్లను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు లోక్‌సభ టిడిపి డిప్యూటి ఫ్లోర్ లీడర్ డాక్టర్.బైరెడ్డి శబరి మంజూరు.చేయించినట్లు టెలికాం సంస్థ బిఎస్‌ఎన్‌ఎల్ సలహా కమిటీ కురువ రమేష్ తెలిపారు. శనివారం బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి స్వగృహంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఎం.పి.బైరెడ్డి శబరి సహాకారంతో ఆత్మకూరు డివిజన్ పరిధిలో ఆరు టవర్లు 4జి టవర్లు మంజూరు అయ్యాయని త్వరలో సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఎం.పి.గా గెలిచిన వెంటనే సెల్ టవర్ సిగ్నల్ సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని ఇచ్చిన హామీ మేరకు ఆరు బిఎస్‌ఎన్‌ఎల్ టవర్లు ఎం.పి. మంజూరు చేయించారని మిడుతూరు మండలంలోని దేవనూరులో 1, రోళ్ళపాడులో 1, జలకనూరు గ్రామంలో 1, కొత్తపల్లి మండలం ఎర్రమఠంలో 1, ఆత్మకూరు పట్టణంలో రెండు మంజూరు చేయించారని ఆరు లేక ఏడు నెలలలో టవర్ల నిర్మాణం పూర్తి చేసేందుకు అన్ని అనుమతులు ఎం.పి. చేయించారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటిసి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రవసం సురక్షితం

: జూపాడుబంగ్లా పిహెచ్‌సిలో కాన్పులు చేయడం ప్రారంభం



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ప్రాదజమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం డాక్టర్ సభ ఆద్వంర్యలో కాన్పులు చేయడం ప్రారంభించారు. కాశనగర్ కాలనీ కి చెందిన మీనాక్షికి డాక్టర్ సభ కాన్పు చేశారు. మీనాక్షికి పురిటి నొపులు రావడంతో యంఎల్‌హెచ్‌పి అనూష, ఆశాకార్యకర్త అనూషలు ప్రాదజమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకుని రావడంతో డాక్టర్ సభ ఆమెకు వైద్యపరీక్షలు చేసిన అనంతరం ప్రసవం చేయడం జరిగింది, మీనాక్షి ఆడ బిడ్డకు జన్మనిచింది. తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారు. అదే విధంగా తరిగోపుల గ్రామానికి చెందిన నషీమూన్‌కు పురిటి నొపులు రావడంతో ఆశాకార్యకర్త రమణమ్మ ఆమెను ప్రాదజమిక ఆర్యోగకేంద్రానికి తీసుకుని రావడంతో అక్కడ సిబ్బంది ఆమెకు పరీక్షలు నిర్వహించిన అనంతరం డెలివరీ చేశారు. నషీమూన్ ఆడ బిడ్డకు జన్మనిచ్చారు. తల్లిబిడ్డలు సురక్షితంగా ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సభ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం సురక్షితమన్నారు. సురక్షిత ప్రసవం..తల్లి బిడ్డల ఆరోగ్యమే లక్ష్యంగా పిహెచ్‌సి సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. ప్రాదజమి ఆరోగ్య కేంద్రంలో కాన్పులు చేయడం ప్రారంభించామని గర్భవతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు పుష్ప, సరిత, సిహెచ్‌ఓ వాహాబ్, హెల్త్ సూపర్‌వైజర్లు రాముడు, విజయ లక్ష్మమ్మ, చెంచన్న, వెంకటేశ్వర్లు, షాహిదా తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆశాజ్యోతి డా.బాబుజగ్జీవన్‌రామ్

**తుగ్గలి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** పేద ప్రజల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని డాక్టర్.బాబుజగ్జీవన్‌రామ్ అని మండల పరిషత్ అధ్యక్షురాలు ఆర్.రామాంజనమ్మ తెలిపారు. శనివారం ఎం.పి.డి.ఓ. కార్యాలయంలో డా.జగ్జీవన్‌రామ్ 117వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఆనంతరం ఎం.పి.పి.డా.బాబుజగ్జీవన్‌రామ్ తొలి దళిత ఉప ప్రధానిగా ఆయన చేసిన సేవలను ఆమె కొనియాడారు. శభాష్‌పురం గ్రామ పంచాయితీ సర్పంచ్ సలహాదారుడు గూటుపల్లె రవి, జూనియర్ అసిస్టెంట్ రామబ్రహ్మం, సిబ్బంది పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో జెండా ఉరుసు ఉత్సవం

**బనగానపల్లె, ఏప్రిల్5, ప్రభాతవార్త:** శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలోని అవుకురోడ్డు గల ఎస్సార్బీసీ సాయిబాబా మందిరం నందు జెండా ఉరుసు ఉత్సవం నిర్వహిస్తున్నట్లు సాయిబాబా దేవాలయ కమిటీ ప్రెసిడెంట్ శ్రీరామ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జెండా ఉరుసు ఉత్సవం కార్యక్రమం మధ్యాహ్నం 3.30గంటలకు జెండా ఊరేగింపు యాత్ర ప్రారంభం కానుందన్నారు. కావునా సభ్యులందరూ ఈ ఊరేగింపు ఉత్సవంలో పాల్గొనాలని ఆయన కోరారు. అందరం కలిసి సాయిబాబా వారి చిత్రపటం, జెండాలతో ఊరేగింపుగా బయలుదేరి సాయిబాబా దేవాలయ ఆవరణంలో జెండా ఉరుసు ఉత్సవం, పల్లకి సేవ, హారతి కార్యక్రమం ఉంటుందని ఆయన తెలియజేశారు. అనంతరం అల్పాహారం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబుజగ్జీవన్‌రాం

- పత్తికొండ డివిజన్ ఎమ్మార్పీఎస్ నాయకులు యల్లప్ప



**హాలహర్వి, ఏప్రిల్05, ప్రభాతవార్త;** బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబుజగ్జీవన్‌రామ్ అని పత్తికొండ డివిజన్ ఎమ్మార్పీఎస్ నాయకులు యల్లప్ప అన్నారు. డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలను శనివారం గూళ్యం గ్రామంలో నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యల్లప్ప మాట్లాడుతూ యావత్ భారత దేశంలో అణగారిన వర్గాల కులాల ప్రజల అభ్యుదయానికి బాటలు వేస్తూ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయుడన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం ఎన్నో చట్టాలను రూపొందించిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ జగ్జీవన్‌రాం అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లప్ప, బసవరాజు, ఈశ్వర్, గణేష్, రంగారెడ్డి, సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానిక ఏర్పాట్లు సిద్ధం

- టంగుటూరు శీనయ్య



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్5, ప్రభాతవార్త:** బనగానపల్లెలో గతంలో ఎన్నడులేని విధంగా ధర్మానికి ప్రతిరూపంగా భావించే శ్రీ రామచంద్రుని కళ్యాణ మహోత్సవానికి అంగరంగ వైభవంగా ఏర్పాట్లను చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చేపట్టడం చాలా సంతోషకరమైన విషయమని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు మంత్రి బీసీ దంపతుల కల్పించడం చాలా హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ నాగేంద్రారెడ్డి, ఆర్యవైశ్య ప్రముఖులు కాసుల జంగంశెట్టి, జక్కా నాగరాజు, బింగిమళ్ల సుబ్రహ్మణ్యం, తలారి తిరుమలయ్య పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాలను దర్శించుకున్న ప్రముఖులు

**కొత్తపల్లె, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలలోని పవిత్ర పుణ్యక్షేత్రాలైన సప్తనది సంగమేశ్వరం, కొలనుభారతి క్షేత్రాలను శనివారం ప్రముఖులు దర్శించుకున్నారు. సంగమేశ్వర ఆలయాన్ని కర్నూలు ఆర్డీఓ మల్లిఖార్జున దంపతులు సందర్శించుకొని వేషదారు శివలింగానికి ప్రత్యేక పూజలు చేసుకున్నారు. ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ, వారికి ఆలయ విశిష్టతను వివరించారు. కొలనుభారతి క్షేత్రాన్ని కాకనూరు శారద పీఠం పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతీ స్వామి దర్శించుకున్నారు. స్వామివారికి ఆలయ పురోహితుడు శ్రీనివాసశర్మ ఆలయ సాంప్రదాయంగా స్వాగతం పలికారు.

# కొలిచిన వారికి కోర్కెలుతీర్చేవాడు శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి

## : ఏప్రిల్ 1నుంచి శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామివారి తిరునాల





**పగిద్యాల, మార్చి 29, ప్రభాతవార్త**
'కొలిచిన వారికి కోర్కెలు తీర్చేవాడు' శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి. శాతవాహనశకం లో శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి అలయాన్ని నిర్మించారు. మండల కేంద్రమైన పగిద్యాలలో శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయం 1422వ సంవత్సరం రాక్షస నామసంవత్సరంలో నిర్మించి నట్లు గ్రామంలో అలయం వద్ద ఏర్పాటు చేసిన శాసనం బట్టి తెలుస్తోంది. అయితే అభిమన్యుడు మనుమడైన జయమేజయుడు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధగ్రామాల్లో శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయాలు 101న నిర్మించారు. అందులో భాగంగా శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి అలయం నిర్మించారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అయితే ఈ అలయ నిర్మాణంపై భిన్నఅభిప్రాయాలు వ్యక్త మవుతు న్నాయి. అయితే ఏది ఏమైనప్పటికీ ప్రజలకు శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి వారిపై అచంచలమైన విశ్వాసం ఉందనడంలో అతిశయోక్తిలేదు. గ్రామంలో ఈశ్వరఅలయం, వీరభద్రఅలయం, శ్రీఅంజనేయఅలయం పురాతనమైనవి. అందులోని పురాతన ఆలయాల్లో శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామివారి అలయం ఒక ప్రత్యేకత. అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పడమర ముఖద్వారం కలిగిన అలయాలు చాలా అరుదు. అందులో శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి అలయం ఒకటి. ఈ అలయంలో వెన్నముద్దను చేతిలో పట్టుకున్న కృష్ణుడు విగ్రహం వుండటం ఒక ప్రత్యేకత. ఈలాంటి విగ్రహం ఉండటం అరుదని పలువురు అభిప్రాయపడుతున్నారు. మహిమాన్వి తుడైన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి కష్టాల్లో ఉండేవారిని ఆదుకుంటాడని ప్రజల విశ్వాసం. అనుకున్న కోర్కెలు నెరవేరడంతో భక్తులు మొక్కుబడులు చెల్లించడం నేటికీ అనవాయితీగా కొనసాగుతుంది. 1950వ సంవత్సరంలో ఆలయంలోకి దొంగలు ప్రవేశించారు. శ్రీలక్ష్మి, భూలక్ష్మి విగ్రహాల జోలికివెళ్లకుండా శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి విగ్రహం బంగారుదని బావించిన దొంగలు తీసుకెళ్లారు. దీంతో తిరునాల సందర్భంగా శ్రీలక్ష్మి, భూలక్ష్మి ఉత్సవ విగ్రహాలను కొన్ని సంవత్సరాలుగా ఊరేగిస్తూవచ్చారు. అయితే 1969వ సంవత్సరం మార్చినెలలో బన్నూరు వంశీకులైన బన్నూరు రాధికాదేవమ్మ భర్త బన్నూరు రామకృష్ణారెడ్డిలు సొంతఖర్చులతో శ్రీలక్ష్మిచెన్నకేశవ స్వామి విగ్రహం పునఃప్రతిష్ఠించారు. యజ్ఞం చేస్తున్న నేపథ్యంలో తెలుగు సంవత్సరాదైన ఉగాది పండుగ మూల నక్షత్రం రావడంతో యజ్ఞం చేసేకార్యక్రమాన్ని వాయిదా వేసి తరువాత ప్రారంభించారు. శ్రీరామనవమి పండుగ నాటికి యజ్ఞం పూరైంది. దీంతో ప్రతి సంవత్సరం తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా నిర్వహించే శ్రీలక్ష్మి చెన్నకేశస్వామివారి తిరునాల శ్రీరామనవమి పండుగ సందర్భంగా 1971వ సంవత్సరం నుంచి ఆనవాయితీగా నిర్వహిస్తూ వస్తున్నారు. శ్రీరాముడికి ఆలయభూములు లేనందు వల్ల 8సంవత్సరాలు బన్నూరు వంశీకులు తిరునాల నిర్వహించినట్లు తెలిపారు. ఆనాటి నుండి నేటి వరకు శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామివారి కళ్యాణానికి సంబంధించిన పట్టువస్త్రాలు, తాళి, కాలిమెట్టెలు మొదలైన వస్తువులను అందజేస్తు న్నట్లు బన్నూరు రామకృష్ణారెడ్డి తెలిపారు. స్వామివారలను నిత్యం పూజిస్తామని తమ ఇష్టదైవం శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి అన్నారు. తిరునాల ప్రతి సంవత్సరం నిర్వహించేందుకు స్వామివారి ఆలయాల భూముల నుంచి వచ్చే ఆదాయంతో నిర్వహించాలని శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయకమిటీ నిర్ణయించారు. దీంతో నాటి నుంచి శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి వారి తిరునాల నిర్వహిస్తూ వస్తున్నారు. ఏరువాక, మాలపున్నం, దసర, సంక్రాంతి, ఉగాది మొదలగు పండుగలు ఉన్నప్పటికీ శ్రీరామనవమి పండుగకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం గమనార్హం. ఆడపడుచులు అత్యధిక సంఖ్యలో తిరు నాలకు రావడంతో



గ్రామము కలకలలాడుతోంది. దీంతో పాటు సమీప గ్రామాల నుంచి భక్తులు, ప్రజలు రావడంతో ఆలయం కిక్కిరిసిపోతుంది. ఏప్రిల్ 1వ తేదీన మధ్యాహ్నం 12గంటల నుంచి 1గంట వరకు శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి వారల కళ్యాణం, తీర్థప్రసాద వినియోగము రాత్రి 7గంటలకు స్వామివారి ఉత్సవం సీతారామరాజు భాగవతార్ చేత హరికథ కార్యక్రమం కలదు. 2వ తేదీన సాయంత్రం రథోత్సవం, రాత్రి పౌరాణిక నాటకాల ప్రదర్శన. 3వ తేదీన పారువేట అనంతరం రాత్రి భక్త చింతామణి పూర్తి నాటకం 4వ తేదీన వసంతోత్సవంతో తిరునాల ముగుస్తుందని శ్రీలక్ష్మి చెన్నకేశవ ఆలయ కమిటీ చైర్మన్ మందడి లక్ష్మిదేవి, ధర్మకర్తలు మద్దిలేటి యాదవ్, కాటమయ్య యాదవ్, పెద్దబజార్, గుంపుల వెంకటశేషమ్మ, ఇఒ కృష్ణ, మాజీ అలయ కమిటీ చైర్మన్ మందడి భాస్కరరెడ్డి, జిల్లెల శ్రీనివాసరెడ్డి, డీలర్ నారాయణ తెలిపారు. తిరునాలను పురష్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు బండలాగుడుపోటీలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ అధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**నందికొట్కూరుటౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** పట్టణంలోని ఏబిఎం పాలెంలో శనివారం ఎంఆర్‌పిఎస్ అధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు విజ్జి మాదిగ, ప్రేమ్‌రాజు మాదిగలు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం పుల్గా గ్రామంలో జన్మించిన జగ్జీవన్‌రామ్ 40 ఏళ్లుగా ఓటమి ఎరుగని నాయకుడన్నారు. అత్యధిక కాలం పార్లమెంటరీనేతగా పని చేశారన్నారు. అంబేడ్కర్ అశయ సాధన కోసం జగ్జీవన్‌రామ్ ఎంతో కృషి చేశాడన్నారు. అణగారిన వర్గాలు, దళితుల అర్థికాభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు జగ్జీవన్‌రామ్ చేశారని, ఎన్నో మంత్రి పదవులు నిర్వహించడంతో పాటు ఉప ప్రధానిగా కూడా పని చేశారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రధానిని సైతం ఎదరించిన ధీరుడైన జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు మిట్టకందాల రామకృష్ణ, ఏసన్న, అశోక్, తిక్కస్వామి, నాగరాజు, మహేష్, రాజు, పెద్దన్న, రాజేష్, బొల్లెద్దుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రాం

**– మంత్రాలయం తహశిల్దార్ సల్కాపురం రవి**



**మంత్రాలయం,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** మనదేశంలోని బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రాం అని మంత్రాలయం తహశిల్దార్ సపురం రవి అన్నారు.శనివారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు నిర్వహించారు.ముందుగా జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ నరసప్ప,వీరేష్,ఎర్రప్ప రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు



**మంత్రాలయం,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** దళితుల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు శనివారం మంత్రాలయంలో ఘనంగా జరిగాయి.జైభీం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కెం జానయ్య ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ముందుగా జగ్జీవన్‌రాం విగ్రహానికిపూలమాల వేసి నివాళుల ర్పించారు. భారతదేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.సుదీర్ఘకాలం పాటు కేంద్రమంత్రిగా జగ్జీవన్‌రాం ఎనలేని సేవలు అందించారని జానయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ రత్నం,హనుమన్న,దానియేలు,రాజు అధిక సంఖ్యలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నవమి వేళ..జగదాభిరాముని.. కళ్యాణ హేళ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇక ముహూర్త కాల వ్యవధి మధ్యాహ్నం 11:52 గంటలకు మిథున లగ్నం శుభ పుష్కారాంశంలో సీతా రాముల కళ్యాణం జరుగుతున్నట్లు వేద పండితులు తెలుపుతున్నారు..

**చలువ పందిళ్లు, పానకం, వడపప్పు ప్రత్యేకం:** సంవత్సరంలో ఏ పండుగకు లేని విధంగా శ్రీరామ నవమి పండుగకు గ్రామ గ్రామాన తాటాకులతో చలువ పందిళ్ల వేయటం చూస్తుంటాం. శ్రీరామ నవమి వేసవి కాలంలో రావటం, ఈ పండుగను ప్రజలందరూ సామూహికంగా ఒకచోట చేరి కళ్యాణోత్సవం రూపంలో జరుపుకోవడం, తాటాకు పందిళ్లు ఎంతో నీడను, చల్లదనాన్ని ఇవ్వటం బహుశ పెద్దలు ఈ పందిళ్లు పెట్టడానికి కారణం అయిఉండవచ్చు..అదే విధంగా బెల్లం, మిరియాలు తదితరాలను కలిపి చేసే 'పానకం' సైతం శరీరానికి చలువ చేసేదే..అందుకే ఈ వేసవి ప్రారంభంలో వచ్చే శ్రీరామ నవమికి పానకాన్ని పెసరపప్పుతో తయారు చేసిన 'వడపప్పు'ని నేవేద్యం పెట్టి భక్తులకు పంపిణి చేస్తారు..

**పూజా విధానం:** శ్రీరామ నవమి రోజున వేకువ జామునే నిద్ర లేచి శుచిగా స్నానమాచరిస్తారు.. దేవుడి మందిరం శుభ్రం చేసుకున్నాక దీపారాధన చేస్తారు.. అలాగే శ్రీరాముని పండ్లు, తులసి ఆకులను, పూలను ప్రసాదాన్ని అర్పిస్తారు..శ్రీరామనవమి రోజున ఒక్క రాముడు పుట్టిన రోజే కాదు.. సీతారాముల కళ్యాణం.. శ్రీరాముడి పట్టాభిషేకం వంటి కార్యక్రమాలను జరుపుకుంటున్న విశిష్టమైన రోజు..అంతటి విశిష్టత కలిసిన నవమి రోజున దేశంలో రామాలయం ఉన్న ప్రాంతాల్లోనే కాదు.. ఊరువాడా కూడా రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపిస్తారు.. వడపప్పు, పానకం రాముల వారి కళ్యాణానికి ప్రసాదంగా పెట్టి అందరికి నైవేద్యంగా పంచిపెడుతారు..శ్రీరాముని కళ్యాణం నిర్వహించిన అనంతరం గుడిలోనే రామచరిత మానస, రామాయణం, రామస్తుతి, రామ రక్ష స్తోత్రం వంటివి చదువుతారు..

**ఉత్సవంలో విశేషాలు:** ఆలయ పండితులచే నిర్వహించబడే సీతారాముల కళ్యాణం ఉత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తుంటారు.. బెల్లం, మిరియాలు కలిపి తయారు చేసే పానకం చాలా మందికి ప్రీతీపాత్రమైనది..ఉత్సవమూర్తుల ఊరేగింపులో రంగు నీళ్లు చల్లుకుంటూ ఉల్లాసంగా వసంతోత్సవం సాగుతుంది.ఈ సందర్భంగా హిందువులు ఉపవాస దీక్షను పాటిస్తారు.. లేదా పరిమితమైన ఆహారం స్వీకరిస్తారు.. దేవాలయాలను అందంగా విద్యుద్దీపపు కాంతులతో అలంకరిస్తారు.. రామాయణాన్ని పారాయణం చేస్తారు.. శ్రీరామునితో పాటు సీతాదేవిని, లక్ష్మణుని, అంజనేయుని కూడా ఆరాధిస్తారు.. ఇక భద్రాచలంలో రామదాసుచే కట్టబడిన రామాలయంలో ప్రతి సంవత్సరం ఈ ఉత్సవం అంగరంగ వైభవంగా చేస్తారు..తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా శ్రీరామ కళ్యాణం ఎంతో ఘనంగా జరుగుతుంది.. రామ నవమి నాడు ప్రత్యేక పూజలు చేయడం, కళ్యాణం నిర్వహించడం రామ మంత్రాలు జపించడం వల్ల వెయ్యి రెట్ల శుభ ఫలితం కలుగుతుందని పండితులు చెబుతున్నారు..

# వార్త కథనానికి స్పందించిన అధికారులు

**: స్పందించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపిన 4 వ వార్డు కాలనీవాసులు**

**హోళగుంద,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** వార్త ఎఫెక్ట్ గతంలో కొన్ని రోజుల క్రితం అందాకారంలో ఉన్న వీధుల్ని వెలుగునివ్వండి అనే కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు మండల కేంద్రమైన హోళగుందలోని 4 వ వార్డులోని వీధులు దాదాపు 10 సంవత్సరాలుగా విద్యుత్ సరఫరా,వీధి దీపాలు లేక అంధకారంలో ఉండేవి.వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డి ఎల్ పి ఓ నూర్జహాన్ కు మార్చి 25 వ తేదీన పంచాయతీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అబ్దుల్ సుభాన్, 4వ వార్డు యువకులు తాహెర్,మహమ్మద్,జాకీర్,మజీద్ తదితరులు వినతి పత్రం ఇచ్చారు.డి ఎల్ పి ఓ, పంచాయతీ సర్పంచ్ చలువాది రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ వెంటనే స్పందించి స్తంభాలకు విద్యుత్ తీగలను లాగి, వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడంతో 4 వ వార్డు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు క్రితం ఈ వీధిలో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నామని, అయితే ఈ వీధిలో విద్యుత్ సరఫరా, వీధి దీపాలు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డామని అన్నారు. సమస్యను వినతి పత్రాల ద్వారా, వార్తాపత్రికల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి తమ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్న డి ఎల్ పి ఓ, సర్పంచ్ చలవాది రంగమ్మకు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ కు, సర్పంచ్ తనయుడు పంపాపతికి, మండల పాత్రికేయులకు 4వ వార్డ్ యువకులు, కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.

# ఎట్టకేలకే స్పందించిన విద్యుత్ అధికారులు



**హోళగుంద,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హోళగుంద లోని 4 వా వార్డులో గత కొన్నేళ్లుగా విద్యుత్ స్తంభాలు మరియు విద్యుత్ తీగలు స్ట్రీట్ లైట్ల సమస్యను గమనించి ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈసా వార్డ్ నెంబర్ హమీద్ కాలని వాసులతో కలిపి అధికారులను సమస్యను తెలియజేశారు ఈ సందర్భంగా శనివారం ఎంపీపీ తనయుడు ఈసా వార్డ్ మెంబర్లు హమీద్ ఏడాది క్రితం విద్యుత్ స్తంభాలను బిగించడం జరిగిందన్నారు అలాగే విద్యుత్ అధికారులతో విద్యుత్ తీగలు మరియు స్ట్రీట్ లైట్ బిగించాలని కోరగా విద్యుత్ అధికారులు ప్రస్తుతం స్తంభాలు బిగిస్తాము కొన్ని రోజుల తర్వాత విద్యుత్ తీగలు స్ట్రీట్ లైట్ బిగిస్తామని హామీ ఇవ్వడం జరిగింది వార్డులో ఉన్న ప్రజల తరఫునుండి కూడా కొన్నిసార్లు అర్జీ వెళ్లడంతో ఎంపీపీ తనయుడు ఈసా సర్పంచ్ మరియు సెక్రటరీ వార్డు సభ్యులైన హమీద్ సహకారంతో నాలుగో వార్డులో విద్యుత్ తీగలు మరియు స్ట్రీట్ లైట్ బిగించడం జరిగింది బిగించిన వెంటనే కాలనీవాసులు ఎన్నో రోజుల నుంచి విద్యుత్ తీగల కోసం స్ట్రీట్ లైట్ల కోసం ఎదురుచూస్తున్నామని సమస్య పరిష్కారం కావడం వలన హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలోఎంపీపీ తనయుడు ఈసా సర్పంచ్ తనయుడు పంపాపతి మరియు సెక్రెటరీ రాజశేఖర్ గౌడ్ వార్డ్ మెంబర్ హమీద్ కాలనీవాసులు పాల్గొన్నారు

# ఘనంగా చిన్నహ్యాట పాఠశాలలో వార్షికోత్సవం

**హోళగుంద,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్న హ్యాట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత కన్నడ పాఠశాల,చిన్నహ్యాట గ్రామం నందు పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు సత్యానారాయణ మరియు చిన్నహ్యాట గ్రామ సర్పంచ్ ఎం. హేసానుల్లా అలాగే ఎంపీటీసీ సభ్యులు శివన్న,పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్ పర్సన్ కె. నీలకంఠప్ప మరియు పాఠశాల తల్లిదండ్రుల కమిటీ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి సి.వరలక్ష్మి అలాగే ఎస్.ఎం.సి సభ్యులు, పూర్వ విద్యార్థి కే.బసవరాజు గ్రామ పెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యి, విద్యార్థుల యొక్క సాంస్కృతిక, నృత్య, నాటక, ఏకపాత్రాభినయం, వివిధ కార్యక్రమాలను చాలా ఘనంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సహకారంతో జరిపించామన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మండల విద్యాశాఖ అధికారులు వారు విద్యార్థుల ఉద్దేశించి మంచి నైపుణ్యాలు, విద్యాభ్యాసం, చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి దొడ్డ బసప్ప ఉపాధ్యాయులు జి గుర బసవరాజు, బి టి ఖలందర్, ఉపాధ్యాయుని శ్రీమతి జి రాజేశ్వరి, అతిథులుగా ఉపాధ్యాయులు ఏ కే మారెప్ప, పోతరాజు, శరణప్ప, మూస, చిన్న పుల్లయ్య, శేఖరప్ప, ధనుంజయ, కే గోపీనాథ్, ఎమ్మార్సీ సిబ్బంది తుకారం, పాఠశాల ఆయా, మధ్యాహ్న భోజనం నిర్వాహకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ పెద్దలకు గ్రామస్తులకు విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి

**హోళగుంద,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా హోళగుంద లోని మాజీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శేషగిరి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారుఈ సందర్భంగా శనివారం సిహెచ్ శేషగిరి మాట్లాడుతూ. దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానం. దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దాం అని ఆయన తెలిపారుభారతదే శస్వాతంత్రఉద్యమంలోనూ... స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆ అభ్యుదయ నాయకుని స్మృతికి నివాళులు. తన జీవితమంతా సమసమాజ స్థాపన కోసం కృషిచేసిన బాబూజీ స్పూర్తిగా మనందరం బడుగువర్గా లఅభ్యున్నతి కోసం కృషి చేద్దాం. జగ్జీవన్ రామ్ ఆశించిన సమాజాన్ని నిర్మిద్దాం అని వారి తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రస్వామి .మల్లికార్జున. ద్వారకనాథ్ .హెచ్ మల్లయ్య. ,కోగిలతోట శంకరప్ప. జంగల్ లక్ష్మన్న. దళిత యువ నాయకులు హెచ్ హనుమంతు. వరాల వీరేష్ .మోన .చిన్నరంగ. మరియు దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు .

# మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఆవుల ఉషారాణి



**కర్నూలు విద్య, ఏ ప్రిల్ 5, ప్రభాతవార్తః** రాష్ట్ర వ్యాప్తంగా రెండవ విడత అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నామినెటెడ్ పదవులను కూటమి ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. డైరెక్టర్ సభ్యుల్లో పాణ్యం నియోజకవర్గానికి సంబంధించిన జనసేన పార్టీ తరుపున ఆవుల ఉషారాణి నియమితులయ్యారు. శనివారం నగరంలోని బిర్లా కాంపౌండ్ జనసేన పార్టీ కార్యాలయంలో వారికి జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు శాలువ కప్పి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఉషారాణి మాట్లాడుతూ నాకు డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాణ్యం మండల నాయకులు జగదీష్, కరణం తదితరులు పాల్గొన్నారు.

# మైపర్‌లో ఘనంగా బాబు జగ్జీవన్‌రావు జయంతి వేడుకలు



**కర్నూలు విద్య, ఏప్రిల్ 5, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు బాబు జగ్జీవన్‌రావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సి పాల్ డా.కె మహాలక్ష్మి పాల్గొని విద్యార్థులకు బాబు జగ్జీవన్‌రావు అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషిచేశారని ఆ మహానీయులను గుర్తుచేసుకోవడం ఎంతో అవసరమని బాబు జగ్జీవన్‌రావు వివిధ పదవులను అదిష్టించారని ముఖ్యంగా దేశ ఉప ప్రధానిగా వివిధశాఖల మంత్రిగా దేశానికి ఎంతో సేవచేశారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ డా.కాసర్ల సురేష్, ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పగిద్యాలలో ఘనంగా బాబుజగ్జీవన్‌రామ్ జయంతివేడుకలు

**పగిద్యాల, ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** పగిద్యాలలో శనివారం ఘనంగా మాజీ ఉపప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక మండల అభివృద్ధికార్యాలయంలో సూపరింటెండెంట్ నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళ్ళుఅర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొట్ల వెంకటేష్,సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా తహశీల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ నాగన్న, విఆర్‌ఏలు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల విద్యాశాఖ కార్యాలయంలో మాజీ ఉపప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహిచారు. ఆయన చిత్రపటానికి పూలమాలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి నాగమధునాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమ సమాజ స్థాపనకై కృషి చేసిన మహానీయుడు



**ఆలూరు,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** భారత మాజీ తొలి దళిత ఉపప్రధాని స్వీర్గీయ డాక్టర్.బాబుజగ్జీవన్‌రామ్ సమ సమాజ స్థాపనకై కృషిచేసిన మహానీయుడని వక్తలు కొనియాడారు.శనివారం డా.బాబుజగ్జీవన్ రామ్ 117వ జయంతి సంధర్భంగా ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్పీప్రచార కార్యదర్శి జిల్లా ఉపాధ్యాక్షుడు ముత్యాల గాదిలింగ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతు జగ్జీవన్‌రామ్ తన జీవిత కాలమంతా బడుగు బలహీన వర్గాల దళితుల అభ్యున్నతి కోసం కృషి చేశారని, బారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని నిరంతరం కృషిచేసిన సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి.మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ నాయకులు ఉచ్చిరంగప్ప, గంగాధర్,సుధాకర్, మల్లయ్య,మహేష్,కిషోర్, బాబు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బండి జామీన్‌ను పరామర్శించిన బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన బండి జామీన్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నంద్యాల పట్టణంలోని ఇండస్ గుండె ఆసుపత్రి నందు చికిత్స తీసుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి శనివారం వారి ఇంటికి వెళ్లి బండి జామీన్‌ను పరామర్శించారు. అలాగే ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. బండి జామీన్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని బీసీ రాజారెడ్డి భరోసానిచ్చారు.

# బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం..

**– సమీకృత హాస్టల్ ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ 117 జయంతి వేడుకలు..**



**కోసిగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**
స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీ యమనిఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు దుర్గప్ప మాదిగ అన్నారు..శనివారం కోసిగిలోని బాలుర సమీకృత హాస్టల్ నందు బాబూ జగ్జీవన్‌రామ్ 117 జయంతివేడుకలను ఎంఆర్‌పియస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ముందుగా బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళ్లర్పించారు.. అనంతరం కోసిగి మండల ఎంఆర్‌పియస్ అధ్యక్షులు చింతకుంట సామేల్ అధ్యక్షతన జరిగిన ఈ జయంతి వేడుకల్లో ముఖ్య అతిధిగా హాజరైన దుర్గప్ప మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన జగ్జీవన్‌రామ్ అంకుఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకమన్నారు..భారత ప్రభుత్వంలో అప్పటి ప్రధాని మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మంత్రి వర్గంలో అతి చిన్న వయసులోనే కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన సామాజిక న్యాయంకోసం కృషి చేశారన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పియస్ సలహాదారుడుకొమ్మురామన్న, అధికార ప్రతినిధి మొండి నరసింహులు మాదిగ, ఉపాధ్యక్షులు ప్రకాష్, ఎస్ ఈరన్న, సహ కార్యదర్శులు నరసింహులు, ఎస్.అంజి,హనుమంతు, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు..

# వెలుగోడు అర్నమెంటల్ గార్డెన్‌కు నిధులు కేటాయించండి



**వెలుగోడు, ఏప్రిల్ 5, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సమీపంలో గతంలో ప్రతిపాదిత అర్నమెటల్ గార్డెన్‌కు నిధులు కేటాయించి పనులు పూర్తిచేయాలని జనసేన శ్రీశైలం నియోజకవర్గం సీనియర్ నాయకులు దూపం అభిమన్యుడు తమ సహచర నాయకులతో రాజమండ్రిలో మంత్రి దుర్గేష్‌ను క్యాంపు అఫీసులో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మంత్రితో వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణ సమయంలో అప్పటి ప్రభుత్వం అర్నమెంటల్ గార్డెన్ కొరకు భూమిని సేకరించి నిర్మాణ పనులు కొద్దిశాతం జరిగినప్పటికి ఆ తరువాత ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోవడం వల్ల గార్డెన్ నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయని తెలిపారు. శ్రీశైలంలో ఎలాంటి పరిశ్రమలు లేవని ఈ అర్నమెంటల్ గార్డెన్ పూర్తిచేస్తే కొంత వరకు అక్కడ నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని మంత్రికి వివరించారు. గార్డెన్‌కు సేకరించిన స్థలం పక్కనే వెలుగోడు రిజర్వాయర్ ఉండడం శ్రీశైలం, మహానంది, తిరుపతి వెళ్లె రోడ్డు మార్గం ఉండడం అర్నమెంటల్ గార్డెన్ పూర్తి అయితే భవిష్యత్తులో మంచి టూరిజం స్పాట్‌గా మారుతుందని మంత్రికి వివరించారు. ఈవిషయాన్ని తప్పకుండా పరిశీలిస్తానని మంత్రి హామి ఇచ్చారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో దూపం అభిమన్యుడుతో పాటు ఆత్మకూరు మండలం జనసేన పార్టీ నాయకులు బొజ్జ శేషుకుమార్ పురం హరీష్‌లు పాల్గొన్నారు.

# వానరానికి అంత్యక్రియలు నిర్వహించిన డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు

**నందికొట్కూరుటౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :**



పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయ అవరణలో ఉన్న వేపచెట్టుపై శనివారం ఒక వానరం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీ చౌడేశ్వరీ దేవి సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు వెంటనే అక్కడకు చేరుకుని సమీపంలో ఉన్న బజార్ హమాలీలు జగదీష్, ప్రతాప్, అరుణ్, మధు మంజుల సహకారంతో మృతి చెందిన వానరాన్ని తీసుకెళ్లి ఊరి చివరలో అంత్యక్రియలు నిర్వహించారు. సమాజసేవలో ఎప్పుడూ ముందు ఉండే దేశెట్టితో పాటు వానర అంత్యక్రియల్లో పాల్గొన్న వారిని పలువురు అభినందించారు.

# చదవు అంటే సంస్కారంతో కూడిన చదువు చదవాలి



**నందికొట్కూరు,ఏప్రిల్ 5.ప్రభాతవార్త:**
ప్రతి విద్యార్థి గొప్ప సంస్కారవంతులై మంచి విద్యను అభ్యసించాలి, చదువు అంటే సంస్కారంతో కూడిన చదువు చదవాలని శ్రీశ్రీశ్రీ శివ యోగేంద్ర సరస్వతి స్వామి అన్నారు. శనివారం కొత్తపల్లి మండలం గోకవరం గ్రామంలో ఉన్న భక్తకన్నప్ప గురుకులం చెంచు బాలుర అవాసమును ఆయన సంధర్శించారు.ఈ సందర్భంగా ఆయన చిన్నారులతో(విద్యార్థులు) మాట్లాడుతు సంస్కారం అన్నది చాల గొప్పది అది మనల్ని ఉన్నత స్థాయికి తీసుకెళుతుందని, తోటివారిని గౌరవించాలి, ప్రేమించాలి, ఇతరుల పట్ల స్నేహాపూర్వకంగా మెలగాలని, మీరు ఇలా ఉంటేనే భవిషత్తులో ఉన్నతస్థాయికి చేరుకుంటారు, పట్టుదల కృషి కష్టపడే మనస్థత్వం అలవరుచుకోవాలని, నేను గొప్పన వ్యక్తిని కావాలనే సంకల్పం మీలో రావాలని స్వామి తెలిపారు. శ్రీకొలన్ భారతి సరస్వతి అమ్మవారి ఆశీస్సులు మీకు ఎల్లప్పుడు ఉండాలని ఆయన ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో అవాస కార్యదర్శి ఎం.రఘురాములు, వాసుదేవరెడ్డి, కిరణ్, అవాస బృందం పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికి డా.బాబుజగజ్జీవన్‌రామ్ విశేష కృషి

– రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్

**నంద్యాల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



ఎపి ప్రభుత్వం సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం దేశ మాజీ ఉపప్రధాని, సమతావాది డా.బాబుజగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను స్థానిక ఆర్‌టిసి బస్టాండు దగ్గర ఉన్న విక్టోరియా రీడింగ్ రూమ్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా కూడలిలో ఉన్న కాంస్యవిగ్రహానికి ఎపి న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్, జిల్లా కలెక్టరు రాజకుమారి, జాయింటుకలెక్టరు విష్ణుచరణ్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో జగజ్జీవన్‌రామ్ జయంతి నుంచి అభివృద్ధి మరింత వేగం అవుతుందన్నారు. దేశానికి ఉపప్రధానిగా ఆయన చేసిన సేవలు, అప్పటిచట్టాలు, వివక్షలేని సమ సమాజం ఏర్పాటుచేసిన మహానీయులు బాబుజగజ్జీవన్‌రామ్ అని కొనియాడారు. రక్షణశాఖకు మంత్రిగా కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారని, దేశం కోసం, సమాజం కోసం ఏమైనా చేయడానికి విద్య అవసరమని గుర్తించిన మహానీయులన్నారు. జగజ్జీవన్‌రామ్ ఆశయసాధనలో ప్రతి ఒక్కరు ముందు సాగి పిల్లలకు మంచివిద్యను, ఉన్నతభవిష్యత్తును అందించాలన్నారు. ప్రజలను గుండెల్లోపెట్టుకుని పాలించే నాయకుడు చంద్రబాబు అని కితాబు నిచ్చారు. స్వేచ్ఛ, స్వతంత్రంతో పరిపాలన అందించాలనే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ దళితులకే కాదు, మనందరికీ నాయకులు అన్నారు. ప్రధాని కేంద్రంలో విగ్రహాన్ని ఏర్పాటుచేశారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఎల ్లప్పుడు ప్రజలకు సేవలు అందించే దిశగా అడుగులు వేస్తామని ఫరూక్ అన్నారు. నంద్యాల జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలమేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమపథకాలను వివరించారు. జాయింటు కలెక్టరు విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కోసం మంత్రుల సూచనలమేరకు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. ఈ కార్యక్రమంలో దళితసంఘాల నాయకులు జగజ్జీవన్‌రామ్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు, దళిత, ప్రజాసంఘాల నాయకులు, ఎస్‌సి ఎస్‌టి విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుంది



**ఆదోని ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని అని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ మీనాక్షి నాయుడు అన్నారు. శనివారం ఆదోని మండలం బసాపురం గ్రామానికి చెందిన మాల వీరేష్ అనే టిడిపి కార్యకర్త గత ఫిబ్రవరి నెలలో బైక్ ఆక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది కావున తనకు పార్టీ సభ్యత్వం ఉన్నందున తన కుటుంబానికి టిడిపి పార్టీ 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా ను వారి నామిని అకౌంట్ నందు జమ చేయడం జరిగింది అందుకుగాను వారి కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ని కలిసి పార్టీ సభ్యత్వం ద్వారా ప్రమాద బీమా పొందినందుకు పార్టీకి కృతజ్ఞతలు తెలియజేశారు మీనాక్షి నాయుడు మాట్లాడుతూ పార్టీ ఎల్లవేళలా పార్టీ కార్యకర్తల కోసం వారి సంక్షేమం కోసం యువ నాయకులు నారా లోకేష్ ముందుంటారు అని నారా లోకేష్ ఆలోచనతో పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తలకు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల ప్రమాద బీమా చెల్లించేందుకు కృషిచేసిన నారా లోకేష్ కి పార్టీకి ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామస్వామి, అప్సర్ బాష, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి,మధిర వీరేష్, సుధాకర్ లు పాల్గొన్నారు..

# రాములవారి కళ్యాణానికి ముస్తాబైన ఆలయాలు

**బేతంచెర్ల, ఏప్రిల్5, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని శ్రీ ఆంజనేయస్వామి, సీతారాముల ఆలయాలు సీతారామ కళ్యాణం కోసం ముస్తాభయ్యాయి. పట్టణంలోని గాడుబావి ఆంజనేయ స్వామి, పలకచింతమాను ఆంజనేయ స్వామి, సంజీవనగర్, హనుమాన్‌నగర్ ఆంజనేయస్వామి, రామాలయాలు, హెచ్‌కొట్టాల రామాలయాలతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆంజనేయస్వామి, రామాలయాలు సీతారాముల కళ్యాణానికి ముస్తాభయ్యాయి. వివిధ గ్రామాల్లో కబడ్డీ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# జి జి హెచ్ లో గల కార్డియాలజీ విభాగానికి 60 లక్షల టుడే ఈకో



**కర్నూల్ హాస్పిటల్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**
ఈరోజు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె వ్యాదులకు సంబంధించి పేషేంట్లకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గుండె వ్యాధి విభాగానికి దాదాపు 60 లక్షలు విలువ చేసే 2దీ ఎకో కలర్ డాప్లర్ పరికరం తీసుకుని వచ్చామని కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. చిట్టి నరసమ్మ తెలిపారు. ఈపరికరం ద్వారా గుండెకు సంబంధించిన వ్యాదులను నిర్ధారించుకోవచ్చని తెలిపారు. త్వరలో మంత్రి టీజీ. భరత్ ఆధ్వర్యంలో 2దీ ఎకో కలర్ డాప్లర్ మిషన్ ను ప్రారంభిస్తామని తెలిపారు. కర్నూలు ఆసుపత్రిలో ఆంధ్రప్రదేశ్ ప్రజలతో పాటు తెలంగాణ రాష్టానికి చెందిన పేషేంట్లకు సైతం వైద్యం అందిస్తున్నామని సుపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గుండె వ్యాది విభాగాధిపతి డాక్టర్. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాబోవు రెండు సంవత్సరాల్లో మరిన్ని అదునాతన వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకుని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. డాక్టర్. చిట్టి నరసమ్మ. ప్రిన్సిపాల్. డాక్టర్. వెంకటేశ్వర్లు. సుపరింటెండెంట్. డాక్టర్. చంద్రశేఖర్. గుండె వ్యాది నిపుణులు. డ్యూటీ డాక్టర్లు హాస్పటల్ సిబ్బంది

# నాటుసారా స్థావరాలపై దాడులు



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్తః**
ప్రొహిబిషనల్ ఎక్సైజ్‌స్టేషన్ కర్నూలు పరిధిలో బంగారు పేటలో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగింది. నవోదయ కార్యక్రమంలో భాగంగా అవెర్నెస్ ప్రోగ్రామ్ అవగాహన సదస్సులు మరియు కళాజాత వంటి వాటి ద్వారా నాటుసారా నిర్మూలనపై అవగాహన కల్పించి వారిలో మార్పుతీసుకురావాలన్న ఉద్దేశంతో కృషిచేయడం జరిగింది. శనివారం బంగారుపేటలోని సుమారు 600 లీటర్ల ఊట, పది లీటర్ల నాటుసారా ధ్వంసం చేయడం జరిగింది. బెల్లం ఊట నిలిషికారి కాజల్‌కు సంబంధించినదిగా గుర్తించారు. త్వరలో ఈమెను అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. నాటుసారా తయారీదారులు ప్రతిఒక్కరు నాటుసారా తయారీని మానుకోవాలని తెలిపారు. ఈదాడుల్లో ఎక్సైజ్‌సబ్ ఇన్‌స్పెక్టర్ రెహనా మరియు సిబ్బంది రామలింగయ్య, సుదర్శన్ రాజా, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**కల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్తః**
మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. శని వారం 31వ వార్డు శరీన్‌నగర్‌లోని బి క్యాంపు ప్రభుత్వ బీసీ హాస్టల్‌లో కర్నూలు పట్టణ ఆర్ఎస్ రోడ్డు సర్కిల్ నందు ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన జయంతోత ్సవ వేడుకల్లో భాగంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి నివాళ్లు అర్పించారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహోన్నత వ్యక్తి భారతదేశ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వాధి కారులు వార్డు నాయకులు, అర్బన్ వార్డుల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# డా.జగ్జీవన్‌రామ్ స్ఫూర్తి ప్రదాత..!

**ఆయన ఆశయ సాధనకు, సమసమాజ స్థాపనకు కృషి చేద్దాం : జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**



**కర్నూలు, ఏప్రిల్ 05, ప్రభాతవార్త :**
డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు, సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తెలిపారు. శనివారం నగరంలోని 5 రోడ్డు జంక్షన్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, ఎస్సీ , ఎస్టీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వేదిక వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఎస్సీ , ఎస్టీ సంఘాల నాయకులతో కలిసి జాయింట్ కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే, కోడుమూరు ఎమ్మెల్యే లు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతిని పురస్కరించుకుని మనమందరం ఈరోజు నివాళులర్పించామన్నారు... బాబు జగ్జీవన్ రామ్ గారు ఒక మహా నాయకుడు అని, స్వాతంత్ర సమరయోధుడు అని అన్నారు... ఆయన బీహార్ రాష్ట్రంలో అతి సాధారణ కుటుంబంలో జన్మించారని, పేదరికంలో కూడా ఉన్నత విద్యని అభ్యసించారన్నారు. నేటి విద్యార్థులు అందరూ కూడా బాబు జగ్జీవన్ రామ్ గారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.. పేదరికం అనేది మనిషి వృద్ధిలోకి రావడానికి అడ్డంకి కాదు అని ఆయన మనందరికీ కూడా నిరూపించారన్నారు... వారు పేదరికానీ అధిగమించి బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో నుండి పట్టభద్రులు అయ్యారన్నారు.. అలాగే విద్యార్థి దశలోనే ఆయన సంఘంలో సమాజంలో ఉన్న అసమానతలు గ్రహించి, వాటికి ఎదురుగా ఆయన పోరాడటం అనేది స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన అతి చిన్న వయసులోనే పార్లమెంటేరియన్ అయ్యారన్నారు.. తర్వాత సుదీర్ఘకాలం మినిస్ట్రీగా చేశారన్నారు.. ఉప ప్రధానిగా చేశారన్నారు.. దేశ రాజకీయాల్లో ఆయనకి ఒక చెదరని ముద్ర వేసుకున్నారన్నారు... అలాగే స్వాతంత్ర సమర యోధులుగా కూడా ఆయన చరిత్రలో నిలిచిపోయారన్నారు. పాణ్యం ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీ.బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, గొప్ప రాజకీయ వ్యక్తి అణగారిన వర్గాల వారికి స్ఫూర్తి దాత నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ మంచి విద్యావంతుడై దేశానికి ఎంతో సేవ చేశాడన్నారు. అంతేకాకుండా ఆయన ఒక వర్గానికి ఒక కులానికి కాకుండా దేశ సంపదకి తోడ్పడిన వారని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఆయన మన దేశ ఉప ప్రధానిగా నే కాకుండా ఎన్నో శాఖలలో కేంద్ర మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించాలన్నారు.. అంతే కాకుండా 40 సంవత్సరాలు ఓటమి ఎరగని నాయకుడిగా ఉన్నారన్నారు.. ఒకప్పుడు ఆహార సంక్షోభం వచ్చిన సమయంలో ఆయనకు అదనపు శాఖను అప్పగించిన కూడా దానిని కూడా తీసుకొని సమర్థవంతంగా నిర్వర్తించాడన్నారు. కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ బాబు దళిత సంఘాలలో దళితుల కొరకు పోరాడిన డా.బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, ఇలాంటి వారిలో .బాబు జగ్జీవన్ రామ్ కూడ ఒకరు అని అన్నారు. వీరు పార్లమెంటు సభ్యులుగా దాదాపు 50 సంవత్సరాలు కొనసాగారన్నారు. ఇందులో 30 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా ఉన్నారు, దేశ ఉప ప్రధానిగా కూడా ఉన్నారని శాసనసభ్యులు ఆయనను కొనియాడారన్నారు.. కార్యక్రమంలో మాజీ మంత్రి మారెప్ప, మాజీ ఎంఎల్సి సుధాకర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, సాంఘిక సంక్షేమ అధికారి రంగ లక్ష్మీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సామాన్య కార్యకర్తకు టికెట్ ఇస్తారంటే ఎవరూ నమ్మలేదు..

: గిత్తా జయసూర్య ఎమ్మెల్యే అయ్యాడు..

: పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరినీ సీఎం గుర్తిస్తారు : మాండ్ర



**నందికొట్కూరుటౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :**
2024 అసెంబ్లీ ఎన్నికల్లో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఒక సామాన్య కార్యకర్త అయిన గిత్తా జయసూర్యకు పార్టీ అధిష్ఠానం టికెట్ ఇస్తుందని తాను చెబితే ఎవరూ నమ్మలేదని, అయితే పార్టీ కోసం పని చేసిన గిత్తా జయసూర్యకే టికెట్ రావడం, అయన భారీ మెజారిటీతో గెలుపొందడం జరిగిపోయాయని, పార్టీ కోసం పని చేసే వారిని సీఎం చంద్రబాబునాయుడు గుర్తిస్తాడని జయసూర్య విజయంతో రుజువు అయిందని నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డికి మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి రావడాన్ని హర్షిస్తూ శనివారం మండలంలోని అల్లూరు గ్రామంలోని మాండ్ర స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే వారికి తెలుగుదేశం పార్టీ గుర్తింపు ఇస్తుందన్నారు. గతంలో తెదేపా హయాంలో ఎంపీపీగా పని చేసిన వీరం ప్రసాదరెడ్డి పార్టీ బలోపేతానికి కృషి చేశాడన్నారు. వైసీపీ హయాంలో కూడా తెలుగుదేశం పార్టీ నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో ప్రసాదరెడ్డి భాగస్వామ్యం కావడంతో నేడు అతని పనితీరును పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం రైతాంగానికి సేవ చేసే అవకాశం కల్పించిందన్నారు. పదవులు వచ్చేకొద్దీ బాధ్యతలు కూడా పెరుగుతాయని, మున్ముందు కూడా యార్డు చైర్మన్‌గా ప్రసాదరెడ్డి రైతులకు సేవ చేస్తూ పార్టీకి మరింత మంచి పేరు తేవాలని సూచించారు. ప్రసాదరెడ్డికి ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబునాయుడు, మంత్రులకు ఈ సందర్భంగా మాండ్ర కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ నియోజకవర్గంపై సుధీర్ఘ అనుభవం ఉన్న మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డికి మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి రావడం అభినందనీయమన్నారు. గత ఎన్నికల సమయంలో వీరం ప్రసాదరెడ్డి పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేశారన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తెదేపా ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి వరించిన వీరం ప్రసాదరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో చైర్మన్ పదవీ బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు, మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యార్డు పరిధిలో రైతాంగం అభివృద్ధికి విశేష కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో బిజినవేముల సర్పంచ్ రవికుమార్ యాదవ్, తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, పలుచాని మహేశ్వరరెడ్డి, కౌన్సిలర్లు జాకీర్ బాష, భాస్కరరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# వసంతోత్సవంతో ముగిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఉగాది ఉత్సవాలు

– మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అండదండలతో విజయవంతంగా ఉత్సవాలు

– ఉత్సావాలకు సహకరించిన అధికారులకు ఈవో కామేశ్వరమ్మ కృతజ్ఞతలు

**బనగానపల్లె, ఏప్రిల్5, ప్రభాతవార్త:**
మండలంలోని కాశివిశాలాక్షి ప్రతి స్వరూపమైన శ్రీ చౌడేశ్వరిమాత ఉగాది బ్రహ్మోత్సవాలు శనివారం వసంతోత్సవ కార్యక్రమంలో అంగరంగ వైభవంగా ముగిశాయి. గతనెల 30వ తేది నుంచి వరుసగా ఏడు రోజులపాటు అమ్మవారి రాయబారాది, జ్యోతి, రథోత్సవ, వసంతోత్సవ ఉత్సవాలు అత్యంత వేడుకగా జరిగాయి. శనివారం వసంతోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం 8గంటలకు గ్రామంలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం నుంచి శ్రీదేవి,భూదేవి సమేత చెన ్నకేశవస్వామి ఉత్సవ విగ్రహాలను అమ్మవారి ఆలయానికి తెచ్చి అక్కడి నుంచి అమ్మవారి ఉత్సవమూర్తిని తీసుకుని ఆలయ ఈవో జి.కామేశ్వరమ్మ, ఆలయ పూజారులు, సిబ్బంది ఊరేగింపుగా రంగులు జల్లుకుంటూ వసంతోత్సవం నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ జి.కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు అధిక సంఖ్యలో భక్తులు రంగులు జల్లుకుంటూ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయం ఎదురుగా ఉన్న కోనేరులో అమ్మవార్ల విగ్రహానికి చక్రస్నానం చేయించి ఆలయంలోకి చేర్చారు. దీంతో ఉగాది పర్వదినాన ప్రారంభమై ఏడు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగిన శ్రీచౌడేశ్వరిమాత బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఉత్సవాల ముగింపు తరువాత ఈవో కామేశ్వరమ్మ మాట్లాడుతూ రా ష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అండదండలతో ఉత్సవాలు ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు కలగకుండా అమ్మవారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగియడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీర్వదం వల్ల ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారని ఆమె తెలిపారు. ఉత్సవాలకు ముందు ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమీక్ష సమావేశంలో ప్రతిఒక్కరు ఈ ఉత్సవాలను ప్రతిఒక్కరు తమ సొంత కార్యక్రమంలా భావించి పనిచేయాలని అన్నారని ఆయన ఇచ్చిన ఆదేశాలను, సూచనలను అన్ని శాఖల అధికారులు తూచ తప్పకుండా పాటించి గత ఏడు రోజులు ఉత్సవాల ఏర్పాట్లు భద్రత, పారిశుద్ధ్యం, వైద్యసేవలు అందించే విషయంలో వారు సంపూర్ణ సహకారం అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంలో తనకు అన్ని విధాలుగా సహకారం అందించిన ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, పోలీస్ అధికారులకు, సిబ్బందికి, దేవాదాయశాఖ ఉన్నతాధికారులకు, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలకు, ఆర్టీసీ, వైద్య, ఆరోగ్య సిబ్బందికి, మీడియాకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# నారాయణలో.. గ్రాడ్యుయేషన్ సంబరాలు

**కర్నూలు విద్య, ఏప్రిల్ 5, ప్రభాతవార్తః**




బాల్యం నుంచే క్రమశిక్షణతో నడుచుకొని మంచి విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థానాలు అధిరోహించవచ్చని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇంతిరా శాంతి అన్నారు. స్థానిక మాదవనగర్‌లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్యక్షతన ఈ కిడ్స్ చాంప్స్ విభాగం గ్రాడ్యుయేషన్ డే సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కిండర్ గార్డెన్ నుండి ముందుకు సాగుతూ ప్రాథమిక విద్య, ప్రాథమికోన్నత విద్య యొక్క విస్తృతరంగంలో ధైర్యంగా అడుగులు వేస్తున్నందున వారి అభ్యాస ప్రయాణంలో వారి మొదటి ప్రవర్తనకు ముఖ్యమైన ఆదర్శనంగా నిలుస్తుందన్నారు. గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో చిన్నారులంతా పట్టబద్రుల వేషదారణలో చూడముచ్చటగా కనిపించారు. కార్య క్రమంలో సూ ్కల్ ఏజిఎం రమేష్‌కుమార్, క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్ బాష, శ్రీనివాసరెడ్డి, ఈకిడ్స్ కో ఆర్డినేటర్ అరుణ, వైస్ ప్రిన్సిపాల్స్ నాగేశ్వరీ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారము చూపుతున్న ప్రజాదర్బారు

**నంద్యాల, ఏప్రిల్ 5,ప్రభాతవార్తప్రతినిధి:**



రాష్ట్ర ముస్లీం మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ నిర్వహిస్తున్న ప్రజాదర్బారుకు అనుహ్యస్పందన నలబిస్తుంది. ఎన్నో సంవత్సరాల నుండి కూడా పరిష్కారము కాని సమస్యలకు అక్కడిక్కడే సంబందింత అదికారులకు పోన్ చేయడము గాని ప్రజాదర్బారు రప్పించి సమస్యలకు మంత్రి ఫరూక్ పరిష్కారము చూపుతుండముతో అయన వద్దకు జనము క్యూకట్టుతున్నారు. శనివారము తెలుగు దేశం పార్టి కార్యాలయంలో (రాజ్ ట్యాకీసు)లో నిర్వహించిన ప్రజాదర్బాకు జనము క్యూకట్టారు. గత కాంగ్రెస్ వైసిపి పాలనలో కాని సమస్యలకు అయన పరిష్కారము చూపిస్తుండముతో ప్రజలు మంత్రి వద్దకు క్యూకట్టుతున్నారు. అయన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే అయా శాఖల ఉన్నతాదికారులకు పంపడము లేదా వారినే అక్కడికి రప్పిస్తున ్న సమస్యలను తీరుస్తున్నారు. ఈకార్యక్రమంలో మార్కెపెడ్ డైరెక్టరు తులశిరెరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనాయకుడు.. డా.బాబు జగ్జీవన్‌రాం



**కల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్తః**
సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నాయకుడు బాబు జగ్జీవన్ రాం అని వైస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం భారతదేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర ్భంగా కర్నూలు నగరంలోని ఆర్ఎస్ రోడ్డు సర్కిల్‌లో ఉన్న బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేసిన కాటసాని మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం బలహీనవర్గాల ఉన్నతి కోసం తన జీవితాంతం కృషిచేసిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్‌రాం అన్నారు. కార్యక్రమంలో 26వ వార్డు కార్పొరేటర్ దండు లక్ష్మికాంతరెడ్డి, కర్నూలు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంతరెడ్డి, నాయకులు సిహెచ్ మద్దయ్య, సాయి కృష్ణ, రాజు, రవి, రామచంద్ర, శేఖర్, బాబు లక్ష్మన్న మరియు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్డెన్ అండ్ సెర్చ్‌లో 20 ప్యాకెట్ల స్టోర్ రైస్ స్వాధీనం



**కల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్తః**
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అదేశానుసారం కార్డెన్ అండ్ సెర్చ్ అపరేషన్ కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వీకర్ సెక్షన్ కాలనీలో కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పీ బాబు ప్రసాద్ ఆద్వర్యంలో కర్నూలు ఫోర్త్ టౌన్ సిఐ మధుసూధన్‌గౌడ్, ట్రాఫిక్ సిఐ,కోడుమూరు సిఐ, సబ్ డివిజన్‌లోని ఎస్ఐలు, సిబ్బంది స్పెషల్ పార్టీ ఆర్మ్‌డ్‌పార్టీలతో కలిసి రౌడీషిటర్స్, అనుమానితులు, ట్రబుల్ మాంగర్స్ ఇల్లు తనిఖీచేసి విధుల్లో పెట్రోలింగ్ నిర్వహించడం జరిగింది. ఈతనిఖీల్లో భాగంగా ఎరుకలి నరసింహ వద్ద 20 ప్యాకెట్ల స్టోర్ రైస్ లభించగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సరైన పత్రాలు లేని టూవీలర్స్ పదింటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం డిఎస్పీ బాబు ప్రసాద్ మాట్లాడుతూ ఎటువంటి నేరాలు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయకుండా ఉండాలని మరియు నేరాలు చేసే వారి గురించి ఎప్పటికప్పుడు సమాచారం స్థానిక పోలీసులకు అందించాలన్నారు.

# కాజీపేట లో చోరీ..

**మిడుతూరు ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**



మండలంలోని చింతలపల్లి గ్రామపంచాయతీకి మజారా గ్రామమైన కాజీపేట గ్రామంలో శ్రీనివాసుల కు చెందిన ఇల్లు చోరీ గురైంది. శ్రీనివాసులు తన కుటుంబంతో ఇటీవల బూజునూరు గ్రామానికి వెళ్లారు. తిరిగి వారు శనివారం గ్రామానికి చేరుకోగా ఇంటి ఇనుప తలుపులు తాళం వద్ద బ్లేడుతో తాళం రంధ్రాన్ని కోసిన దృశ్యం గుర్తించారు. వెంటనే లోపల గదిలోకి వెళ్లి బీరువాను పరిశీలించగా అందులో ఉన్న ఆరు తులాల బంగారు, ఐదువేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈ విషయాన్ని బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్న వేలిముద్ర నిపుణులు బీరువా, తలుపులు ఉన్న వేలిముద్ర లను సేకరించారు.